అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 249 | 20-10-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

# బీఆర్ఎస్ ఓటమికి అసలు కారణం అదే

- బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణమన్న సీఎం రేవంత్
- కొంతమంది దొరల కోసమే ధరణిని తెచ్చారని తీవ్ర ఆరోపణ
- ధరణిని రద్దు చేసి భూ భారతిని తీసుకొచ్చామని వెల్లడి
- ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న ముఖ్యమంత్రి
- సర్వేయర్లు బాధ్యతగా ఉండి రైతులకు సాయం చేయాలని సూచన

వివరాలు 2లో..

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సర్వే యర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగిం చారు. కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు.





పాఠకులు,
ప్రచురణకర్తలు, మిత్రులు,
శ్రేయోభిలాషులకు
దీపావళి పర్వదిన
శుభాకాంక్షలు ..
దీపావళి పర్వదినాన్ని
పురస్కరించుకొని రేపు
మా కార్యాలయానికి సెలవు..
పునర్ధర్శనం..బుధవారం



పిట్టల రామకృష్ణ
ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

# మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

- తెలంగాణ నేతలకు బండి సంజయ్ తీవ్ర హెచ్చరిక
- మావోయిస్టులతో సంబంధాలు వెంటనే తెంచుకోవాలని స్పష్టీకరణ
- లేదంటే కేంద్ర ఏజెన్సీలతో బట్టబయలు చేస్తామని వ్యాఖ్య
- మావోయిస్టు నేత భూపతి లొంగుబాటు తర్వాత తాజా పరిణామం
- కొందరు నేతలకు మావోయిస్టులతో రహస్య ఒప్పందాలున్నాయని భూపతి ఆరోపణ
- 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని స్పష్టీకరణ

వివరాలు 2లో..

తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. మావోయిస్టులతో ఉన్న సంబంధాలను వెంటనే తెంచు కోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు."తెలంగాణ రాజకీయ నాయకులు దీనిని ఒక హెచ్చరికగా పరిగణించండి.





2లో..

# ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కట్టడం కాదు... కూలగొట్టడం:

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

# బీహార్ ఓటమిని ప్రధాని మోదీ ముందే అంగీకరించారు..

- నితీశ్ కుమార్ పాలన అన్ని రంగాల్లో విఫలం
- నిరుద్యోగంతో యువత వలసబాట పట్టారు
- బీజేపీ-జేడీయూ పొత్తు కేవలం అధికారం కోసమే
- కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌లో పాల్గొన్న పొంగులేటి

2లో..



బీహార్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలతో కూడిన 'మహాగట్బంధన్' కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ బీహార్ ఎన్నికల పరిశీలకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న కవిత దంపతులు



**తిరుమల:**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట కవిత తన భర్తతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. విఐపి ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామి వారిని దర్శించుకున్నా రు. తిరుమలకు చేరుకోగానే టిటిడి అధికారులు దంపతు లకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. రం గనాయకుల మండపంలో కవిత దంపతులకు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలోని హాథీరాం బావాజీ మఠం బార్సీ ఉత్సవంలో భాగంగా నిర్వహించిన భోగ్ భండార్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. తిరుమలలో బంజారాల ఆరాధ్య దైవం అయిన హాథీరాం బావాజీ మఠంలో తమకు తగిన స్థానం కల్పించాలని దక్షిణ భారత దేశంలోని బంజారా సాధు సంత్ ల పక్షాన నిలబడి ఉంటామని కవిత హామీ ఇచ్చారు. ఈ నెల 25 నుంచి జాగృతి జనం బాట కార్యక్రమం విజయవంతం కావాలని శ్రీవారిని ప్రార్థించానని ఆమె తెలిపారు.



# బంగాళాఖాతంలో అల్పపీడనం..

తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన
ఆగ్నేయ బంగాళాఖాతంలో బలపడుతున్న ఉపరితల ఆవర్తనం
మంగళవారానికి అల్పపీడనంగా మారే అవకాశం
22 నుంచి ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు
మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని అధికారుల హెచ్చరిక
తెలంగాణలోనూ పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వానలు
హైదరాబాద్ సహా అనేక జిల్లాలకు వర్ష సూచన

వివరాలు 2లో..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక: బీఆర్ఎస్ ముందు జాగ్రత్త..

పీజేఆర్ కుమారుడితో నామినేషన్
జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ తరఫున
రెండు నామినేషన్లు దాఖలు
అధికారిక అభ్యర్థిగా మాగంటి సునీత
మూడు సెట్ల నామినేషన్
ఏ కారణంతోనైనా నామినేషన్ తిరస్కరణకు
గురైతే ఇబ్బంది రాకుండా ఈ ప్లాన్
కాంగ్రెస్ తరఫున 40 మందితో స్టార్ క్యాంపైనర్ల జాబితా విడుదల

2లో..



# మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

**తెలంగాణ నేతలకు బండి సంజయ్ తీవ్ర హెచ్చరిక**

**మావోయిస్టులతో సంబంధాలు వెంటనే తెంచుకోవాలని స్పష్టీకరణ**

**లేదంటే కేంద్ర ఏజెన్సీలతో బట్టబయలు చేస్తామని వ్యాఖ్య**

**మావోయిస్టు నేత భూపతి లొంగుబాటు తర్వాత తాజా పరిణామం**

**కొందరు నేతలకు మావోయిస్టులతో రహస్య ఒప్పందాలున్నాయని భూపతి ఆరోపణ**

**2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని స్పష్టీకరణ**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. మావోయిస్టులతో ఉన్న సంబంధాలను వెంటనే తెంచుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. "తెలంగాణ రాజకీయ నాయకులు దీనిని ఒక హెచ్చరికగా పరిగణించండి. వేదికలపై ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ, తెరవెనుక సాయుధ గ్రూపులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వెంటనే తమ సంబంధాలను వదులుకోవాలి. లేదంటే వారిని బట్టబయలు చేస్తాం. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలు కేవలం మావోయిస్టు కేడర్‌తోనే ఆగిపోవు" అని బండి సంజయ్ తన పోస్ట్‌లో గట్టిగా హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో అవినీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాలను కాపాడుతున్న శక్తులను కేంద్రం కనికరం లేకుండా అణిచివేస్తుందని ఆయన తెలిపారు. "సమస్యలో భాగమైన వారు ఎంత పెద్దవారైనా సరే.. పక్కకు తప్పుకోండి. దేశ అంతర్గత భద్రత విషయంలో తప్పు వైపు నిలబడితే ఎంతటి ఉన్నత నాయకులైనా పతనం కాక తప్పదు" అని స్పష్టం చేశారు. ఇటీవల మహారాష్ట్రలో లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ ఈ హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రూ.6 కోట్ల రివార్డు ఉన్న భూపతి, మరో 60 మంది కేడర్‌తో కలిసి అక్టోబర్ 15న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకుల రహస్య అండతో మావోయిస్టు పార్టీలోని ఒక వర్గం పనిచేస్తోందని భూపతి పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం. అంతర్గత కలహాల వల్లే మావోయిస్టు పార్టీ విచ్ఛిన్నమవుతోందని, గిరిజనులు, పేదల కోసం పనిచేయాలన్న ప్రాథమిక సిద్ధాంతం నుంచి పార్టీ పక్కకు జరిగిందని కూడా ఆయన పేర్కొన్నారు. నక్సలిజం పతనమవుతోందని బండి సంజయ్ గతంలోనే వ్యాఖ్యానించారు. 2024 జనవరి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 1,785 మందిని అరెస్టు చేశామని, 477 మందిని మట్టుబెట్టామని ఆయన తెలిపారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలి జాన్ని పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# బీహార్ ఓటమిని ప్రధాని మోదీ ముందే అంగీకరించారు..

**నితీశ్ కుమార్ పాలన అన్ని రంగాల్లో విఫలం**

**నిరుద్యోగంతో యువత వలసబాట పట్టారు**

**బీజేపీ–జేడీయూ పొత్తు కేవలం అధికారం కోసమే**

**కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌లో పాల్గొన్న పొంగులేటి**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీహార్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలతో కూడిన 'మహాగట్బంధన్' కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ బీహార్ ఎన్నికల పరిశీలకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఈసారి ప్రజలు ఆ కూటమిని తిరస్కరించడం ఖాయమని జోస్యం చెప్పారు. నిన్న ఆయన పశ్చిమ చంపారన్ జిల్లాలోని నూతన్ అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యటించారు. అక్కడ మహకూటమి తరఫున పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అమిత్ గిరి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ, నితీశ్–బీజేపీ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, వారిది అసమర్థ పాలన అని విమర్శించారు. రాష్ట్రంలో పెరిగిపోయిన నిరుద్యోగం వల్ల యువత తీవ్ర నిరాశలో ఉందని, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. "దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా బీహార్ యువకులే కనిపించడానికి ఇదే కారణం. ఇది వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే" అని అన్నారు. ఇటీవల ప్రధాని మోదీ మహిళలకు తాయిలాలు ప్రకటించడం చూస్తే, వారు తమ ఓటమిని ముందే అంగీకరించినట్లు స్పష్టమవుతోందని పొంగులేటి ఎద్దేవా చేశారు. బీజేపీ–జేడీయూ పొత్తు కేవలం అధికారం పంచుకోవడం కోసమే తప్ప, ప్రజల సంక్షేమం కోసం కాదని ఆరోపించారు. సీఎం నితీశ్‌కుమార్ నీతిబాహ్య రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికే బీహార్ ప్రజను చైతన్యపరిచారని, రాష్ట్రంలో జరిగిన ఓట్ల కుంభకోణాన్ని ప్రజల ముందు ఉంచి మహాగ ట్బంధన్ విజయానికి బాటలు వేశారని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి ముందు ఆయన పట్నాలోని కాంగ్రెస్ వార్ రూంలో స్థానిక నేతలతో సమావేశమై ఎన్నికల వ్యూహంపై చర్చించారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కట్టడం కాదు...కూలగొట్టడం:

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్: రైతుల కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో ఆ పార్టీలో పలువురు నేతలు చేరారు. రాజేంద్రనియోజకవర్గానికి చెందిన మాజీ డిసిఎంఎస్ చైర్మన్, మాజీ ఎంపిపి చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, పాశం యాదగిరి కూతురు పాశం పల్లవి, అల్లుడు అంజిబాబు, తదితరలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కెటిఆర్ గులాబీ కండువా కప్పి వారిని పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో రియల్ ఎస్టేట్ నాశనమైందని, తెలంగాణలో భూముల ధరలు భారీగా పడిపోయాయని, తెలంగాణ ప్రజల ఆస్తి కరిగిపోయిందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కోటీ మందిని కోటీశ్వరులు చేయడం కాదు మహిళల పుస్తెలు ఎత్తుకోకపోతే చాలు అని చురకలంటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తానన్న తులం బంగారం ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. అరాచక పాలనతో ఎవరు సంతోషంగా లేరని, ఆక్రమణల పేరుతో పేదలు ఇండ్లు కూలగొడుతున్నారని కానీ పెద్దల ఇండ్లు ఎందుకు కూలగొడుతలేరని ప్రశ్నించారు. పేదల స్థలాలు మాత్రమే కనిపిస్తున్నాయి?, పెద్దల స్థలాలు కనిపించడం లేదా? అని హైడ్రాను నిలదీశారు. ప్రతి మహిళకు 2500 ఇస్తామన్నారు, ఎప్పుడు ఇస్తారని, కోటీ 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారన్నారు. మూసీగా అడ్డంగా కడుతున్న వారిని ఎందుకు పట్టించుకోవడంలేదన్నారు. పేదల వద్ద పత్రాలు ఉన్న రాత్రికి రాత్రే కూలగొడుతున్నారని దుయ్యబట్టారు. పాలించడానికి కండకాదు, గుండె కావాలని, రేవంత్‌కు పాలన చేతగాక మాజీ సిఎం కెసిఆర్ అప్పు చేశారని మాట్లాడుతున్నారని, నెలకు పది వేల కోట్లు రేవంత్ అప్పు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇందరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కట్టడం కాదు ఇండ్లు కూలగొట్టడం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గీతక్క, సీతక్క, సురేఖ అక్క తప్పా ఎవరు సంతోషంగా లేరని చెప్పేవాడినని, కానీ ఇప్పుడు ఆ సురేఖ అక్క కూడా సంతోషంగా లేరన్నారు. మరో రెండేళ్లలో మన ప్రభుత్వం వస్తుందని, ఎవరెవరి బెండు తీయాలో, ఎవరెవరి సంగతి చూడాలో అన్ని చూస్తానని, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఫహీం, అందరి జాతకాలు సంగతి తెలుసునన్నారు. ఎంఎల్ఎ ప్రకాశ్ గౌడ్ ఎవరి అభివృద్ధి కోసం పోయాడో తెలుసునని చురకలంటించారు. అన్నీ బయటకు వస్తాయని, సుల్తాన్ పూర్, ఘన్సిమియా గూడ బయటకు వస్తుందన్నారు.

# బీఆర్ఎస్ ఓటమికి అసలు కారణం అదే!

**బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణమన్న సీఎం రేవంత్**

**కొంతమంది దొరల కోసమే ధరణిని తెచ్చారని తీవ్ర ఆరోపణ**

**ధరణిని రద్దు చేసి భూ భారతిని తీసుకొచ్చామని వెల్లడి**

**ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న ముఖ్యమంత్రి**

**సర్వేయర్లు బాధ్యతగా ఉండి రైతులకు సాయం చేయాలని సూచన**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సర్వే యర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగిం చారు. కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చుని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తా మని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి 'భూ భారతి' అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అ య్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రూప్–3, గ్రూప్–4 నియామకాలు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భ ంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లం దరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

## హైదరాబాద్ అభివృద్ధికి

## యాదవుల చేయూత అవసరం: సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ అభివృద్ధిలో యాదవులకు సముచిత స్థానం కల్పించడంతో పాటు, వారికి రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా యాదవ సోదరులు ఎదురుచూస్తున్న సదర్ ఉత్సవాన్ని తమ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించిందని ఆయన ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన సదర్ ఉత్సవ వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సమాజం పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి సహకారంతోనే నగరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలమని అభిప్రాయపడ్డారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల ఆకాంక్షను నెరవేర్చిందని తెలిపారు. "తెలంగాణ ప్రభుత్వంలో యాదవులది అత్యంత కీలకమైన పాత్ర. వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పార్టీ అధిష్ఠానానికి సిఫార్సు చేస్తాను" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి యాదవులకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ముందుందని గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణ ప్రగ తికి యాదవుల సహకారం ఎంతో అవసరమని, అందరం కలిసికట్టు గా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో యాదవ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో సదర్ ఉత్సవ ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

# బంగాళాఖాతంలో అల్పపీడనం..

**తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన**

**ఆగ్నేయ బంగాళాఖాతంలో బలపడుతున్న ఉపరితల ఆవర్తనం**

**మంగళవారానికి అల్పపీడనంగా మారే అవకాశం**

**22 నుంచి ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు**

**మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని అధికారుల హెచ్చరిక**

**తెలంగాణలోనూ పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వానలు**

**హైదరాబాద్ సహా అనేక జిల్లాలకు వర్ష సూచన**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో మరోసారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉన్న ఈ ఆవర్తనం మంగళవారం నాటికి అల్పపీడనంగా మారనుందని తెలిపింది. రాబోయే 48 గంటల్లో ఇది పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడి వాయుగుండంగా మారవచ్చని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో 22వ తేదీ నుంచి పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యం లో కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్. మహేశ్ కుమార్ మత్స్యకారు లకు కీలక సూచనలు జారీ చేశారు. 21వ తేదీ మధ్యాహ్నం నుంచి వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారనున్నాయని, అందువల్ల ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. ఇప్పటికే సముద్రంలో ఉన్న జాలర్లు వెంటనే తీరానికి తిరిగి రావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మత్స్యశాఖ లేదా స్థానిక రెవెన్యూ అధికారులను సంప్రదించాలని తెలిపారు. నేడు శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు, తెలంగాణలోనూ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతా వరణ కేంద్రం పేర్కొంది. నేడు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు పడొచ్చని తెలిపింది. రేపు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగుతో పాటు రాజధాని హైదరాబాద్ సహా రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో వర్షాలు కురిసే సూచనలున్నాయి. ఈ రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన ఉరుములతో వర్షాలు పడతాయని అధికారులు హెచ్చరించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక: బీఆర్ఎస్ ముందుజాగ్రత్త..

**పీజేఆర్ కుమారుడితో నామినేషన్**

**జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ తరపున రెండు నామినేషన్లు దాఖలు**

**అధికారిక అభ్యర్థిగా మాగంటి సునీత మూడు సెట్ల నామినేషన్**

**ఏ కారణంతోనైనా నామినేషన్ తిరస్కరణకు గురైతే ఇబ్బంది రాకుండా ఈ ప్లాన్**

**కాంగ్రెస్ తరపున 40 మందితో స్టార్ క్యాంపైనర్ల జాబితా విడుదల**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక రాజకీయం రోజురోజుకు వేడెక్కుతోంది. ప్రధాన పార్టీలు ఈ ఎన్నికను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో వ్యూహ ప్రతివ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అనుసరిస్తున్న వ్యూహం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ఎలాంటి రిస్క్ తీసుకోకుండా, బీఆర్ఎస్ ఒకే స్థానానికి ఇద్దరితో నామినేషన్లు దాఖలు చేయించింది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పేరును పార్టీ ఇప్పటికే ఖరారు చేసింది. ఆమె పార్టీ తరఫున మూడు సెట్ల నామినేషన్లను కూడా దాఖలు చేశారు. అయితే, ఊహించని పరిణామాలు ఎదురైతే పార్టీకి నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ అధిష్ఠానం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా దివంగత నేత పీజేఆర్ కుమారుడు, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణువర్ధన్‌రెడ్డితో కూడా పార్టీ తరఫున నామినేషన్ వేయించింది. సాంకేతిక కారణాలతో లేదా ఇతర అభ్యంతరాల వల్ల సునీత నామినేషన్ తిరస్కరణకు గురైతే, పార్టీ తరఫున అభ్యర్థి లేకుండా పోయే ప్రమాదాన్ని నివారించేందుకే ఈ ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, అధికార కాంగ్రెస్ పార్టీ కూడా ఈ ఉప ఎన్నికను ఏమాత్రం తేలిగ్గా తీసుకోవడం లేదు. ప్రచారాన్ని హోరెత్తించేందుకు 40 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో పలువురు మంత్రులు, సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలకు చోటు కల్పించింది. ఇటీవల పార్టీలో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు కూడా ఈ ప్రచార బృందంలో స్థానం కల్పించడం గమనార్హం. మొత్తం మీద, ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ స్థానాన్ని దక్కించుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతుండటంతో ఉప ఎన్నికల వాతావరణం మరింత రసవత్తరంగా మారింది.

## దీపావళి పండుగ ను 20 వ తారీకు సోమవారం నాడు జరుపుకోవాలని నిర్ణయించినట్లు, అఖిల బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నల్లగొండ వాసి బొల్లా వేణుగోపాలరావు తెలిపారు.



**అక్షర కలం ప్రతినిధి :**

20 తేదీన నరక చతుర్దశి నివాళులు, 20వ తేదీన ధనలక్ష్మి పూజలు జరుపుకోవాలని అన్నారు. అమావాస్య ఘడియలు సోమవారం మ. గం. 3.46 నుండి మంగళవారం వరకు సా. 5.56 ఉన్నందున నోములు సోమవారం, మంగళ వారం జరుపుకోవచ్చు అని చెప్పారు. కొత్త నోములు లేవు కావున కేదారిశ్వరి వ్రతం కూడా చేపట్టవచ్చని తెలిపారు.

## బీఆర్ఎస్ పాలనలోనే బీసీలకు రాజకీయ సమానత్వం :

### షోషల్ జస్టిస్ ప్రోటక్షన్ ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ జగన్నాథం:

**హైదరాబాద్: అక్టోబర్ 19, ( అక్షర కలం ):**

బీఆర్ఎస్ పాలనలోనే బీసీలు రాజకీయ సమానత్వం పొందారని షోషల్ జస్టిస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ జగన్నాథం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలోనే రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసిలకు న్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎర్పడ్డాకనే బీసిల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని జాతీయ పార్టీలు సైతం బీసీ సామాజిక వర్గాన్ని తమ అవసరాలకు వాడుకున్నారే గానీ వారిని రాజకీయంగా చైతన్య పరచలేదని ఆయన ఆరోపించారు. దేశంలోని ఏ ప్రాంతీయ పార్టీ కూడా బీసిల్లో రాజకీయ చైతన్యం తీసుకురాలేదని, కేవలం బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలోనే బీసిల్లో రాజకీయ చైతన్యం తెచ్చి అత్యున్నత విద్యా అభివృద్ధికై అంతర్జాతీయ స్థాయిలో గురుకులాల ఏర్పాటే అందుకు నిదర్శనమన్నారు అదే విధంగా రాజకీయ రంగంలో కూడా కేసిఆర్ బాటలోనే కేటిఆర్ సహితం బీసీల అభ్యున్నతికి కృషి చేస్తూ ఏంతో మంది బీసీ సామాజిక వర్గానికి చట్ట సభల్లో, నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కేటిఆర్ కల్పించారని ప్రవీణ్ జగన్నాథం అన్నారు. రాజకీయ అవకాశాలే కాకుండా టిహబ్, విహబ్, మరియు ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ద్వారా ఏంతో మంది బీసీ యువతి, యువకులకు సాఫ్ట్ వేర్ దిగ్గజాలుగా, పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

## ప్రారంభోత్సవానికి ముందు వాటర్ ట్యాంక్ కూలి తల్లి కొడుకుల మృతి

**చిట్యాల : (అక్టోబర్ 19) అక్షర కలం , ప్రతినిధి**



65వ నంబర్ జాతీయ రహదారి పక్కన ప్రారంభోత్సవానికి ఉన్న ఓ కాఫీ సెంటర్లో వాటర్ ట్యాంక్ కుప్పకూలి తల్లి కొడుకులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న పెద్దకాపర్తి గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన డాన్ కిట్ ఫిల్టర్ కాఫీ ఆదివారం ఉదయం ప్రారంభోత్సవానికి పూజా కార్యక్రమాల నిమిత్తం కేఫ్ యజమాని తగుళ్ల వెంకన్న తన కుటుంబ సభ్యులతో శనివారం రాత్రి పనులు ముగించుకొని నిద్రిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో రేకులపై ఉన్న రెండు వేల లీటర్ల వాటర్ ట్యాంకు లో నీరు



ఎక్కువ కావడంతో బరువు తట్టుకోలేక రేకులు మరియు పైపులు విరిగి నిద్రిస్తున్న వారిపై పడడంతో ఇద్దరు మృతి చెందారు మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయని, మృతి చెందిన వారిలో వెంకన్న భార్య నాగమణి (32), కుమారుడు విరాట్ కృష్ణ (7) తీవ్ర గాయాలు కావడంతో నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తల్లి , కొడుకు మృతి చెందారని , గాయపడిన వారిలో పార్వతమ్మ (58), నందిని (8) ఉన్నారు. వీరారోగ్యం నిలకడగా ఉందని తెలియజేశారు. వీరిది స్వస్థలం మిర్యాలగూడ సమీపంలో ఉన్న మాధవలపల్లి గ్రామానికి చెందిన వారిగా గుర్తించామని మృతురాలి భర్త తగుళ్ల వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ తెలియజేశారు మృతి చెందిన వారు, గాయపడిన వారు ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో మాధవులపల్లి గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అకాల వర్షానికి ఆగమైన రైతు

**చిట్యాల : ( అక్టోబర్ 19 ) అక్షర కలం ప్రతినిధి**





ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలో ఉన్న దాన్యం తడిసి ముద్దయింది నల్గొండ జిల్లా చిట్యాల మండలం లోని చిట్యాల, పెద్ద కాపర్తి, వెలిమినేడు, గుండ్రంపల్లి గ్రామాలలో అకస్మాత్తుగా వచ్చిన వర్షానికి ధాన్యం మొత్తం తడిసిపోయింది. కష్టపడి పండించిన దాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎటు చేసేది లేక రైతులు తమ ధాన్యాన్ని నీటి నుండి వేరు వేరు చేసుకుని ఆడ పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తడిసిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఆయా గ్రామ రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# కృష్ణ చెక్ పోస్ట్ లో ఏసీబీ దాడులు

### - లైట్లు తీసి తనిఖీలు.

### లెక్కతేలని 30 వేల నగదు.

**అక్షర కలం /నారాయణపేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 19.**






మక్తల్‌బీ రాష్ట్ర సరిహద్దు మక్తల్ నియోజక వర్గంలో ఉన్న కృష్ణ ఆర్టీవో చెక్ పోస్ట్ పై ఏసీబీ దాడులు జరిగినట్టు సమాచారం దాడుల్లోకి వచ్చిన అధికారులు తనిఖీ చేసేటప్పుడు చెక్ పోస్ట్ లో లైట్లన్నీ ఆర్పేసి వెంట తెచ్చుకున్న టార్చ్ లైట్ల వెలుతురులో కార్యాలయాన్ని తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. ఆ సమయంలో మోటార్ వెహికల్ అధికారి ప్రవీణ్ విధుల్లో ఉన్నట్టు సమాచారం. ఈ తనిఖీలు దాదాపు 30 వేల నగదు లేక్క చూపని ఉన్నట్టు సమాచారం వాటిని స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.అయితే ఈ విషయంపై జిల్లా అధికారి ట్రాన్స్పోర్ట్ మోటార్ వెహికల్ ఆర్టిఓ బోదిశ్రీని వివరణ కోరగా రాష్ట్రసరిహద్దులో ఉన్న కృష్ణా ఆర్టీవో చెక్ పోస్టో మధ్య రాత్రి ఏసీబీ దాడులు జరిగినవి వాస్తవమే ఆ సమయంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ప్రవీణ్ విధులు నిర్వహిస్తున్నారని. అయితే ఏసీబీ అధికారులు తనకి లో పట్టుబడిన నగదు ఇతర వివరాలను తమకు చెప్పలేదని ఆమె చెప్పారు. విశ్వాసనీయ సమాచార ప్రకారం తనిఖీకొచ్చిన ఏసీబీ అధికారులు చెక్పోస్ట్ కు కొద్దిగా దూరంలో తమ వచ్చిన వాహనాలను దూరంలో పార్కింగ్ చేసి నడిచి వచ్చినట్టుగా సమాచారం. అయితే గత కొన్ని రోజులుగా కృష్ణ ఆర్టిఏ చెక్ పోస్టో అవినీతి జోరుగా జరుగుతుందని ఫిర్యాదులు వెళ్లడంతో ఈ దాడులు నిర్వహించినట్టుగా సమాచారం.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి.

### - నిరుపేద రైతుల కు వ్యవసాయ పంపు సెట్ మోటర్లు పంపిణీ...

### - పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి .









**దన్వాడ :**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాయని నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణపేట నియోజకవర్గం లోని రామకిష్టయ్య పల్లి గ్రామ సమీపంలో నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమం చేసిన లబ్ధిదారులకు వ్యవసాయ పంపు సెట్టుమోటార్లను నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుపేదలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలను గుర్తించి వ్యవసాయ భూములను భూ పంపిణీ కార్యక్రమం భూపట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అట్టి నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం నీటి పంపుసెట్ మోటార్లను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం 24, లక్షల 57,800 రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇద్దరు రైతులను కలిపి ఒక పంప్సెట్ మోటర్లను ఇవ్వడం జరిగిందన్నారు. వాటి ద్వారా వ్యవసాయదారులుగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ఎంచుకున్నదని ఆమె వివరించారు. రాబోయే యాసంగి పంటలను రైతులు సాగు చేసి అభివృద్ధి సాధించాలని అన్నారు. అదేవిధంగా నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ పథకం కింద కిష్టాపురం గ్రామంలో 48 మందిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కిందని ఆమె గుర్తు చేశారు. అదేవిధంగా గతంలో కిష్టాపూర్ గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రెండు మంచినీటి బోర్లను వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అదేవిధంగా ధన్వాడ మండలానికి డిగ్రీ కళాశాల సొంతభవన నిర్మాణానికి ఆరు కోట్ల పది లక్షల రూపాయలు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉంగరాల వెంకట్ రెడ్డి, పేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్.సూర్య మోహన్ రెడ్డి, ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి, మండల నాయకులు గోటూరు నాగేశ్వర్రెడ్డి, రాజేందర్రెడ్డి, దామోదర్ రెడ్డి ,నరసింహారెడ్డి, నిరంజన్ రెడ్డి, ముగ్గురాజు, చంద్రారెడ్డి , ఆంజనేయులు, రాఘవేందర్ రెడ్డి, ఎలక బాలరాజు, కాశీనాథ్ ,పాపా నాయక్, గోపాల్, శివాజీ, రాజన్న, ఎస్సీ కార్పొరేషన్ ఈడి అబ్దుల్ కలీల్ , మండల తాసిల్దార్ సింధుజ, ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి,లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ, నాయకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బంతిపూల వ్యాపారం

**అక్షర కలం, ఆమనగల్లు :**

వెలుగుల పండుగ దీపావళిని పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణ కేంద్రంలో బంతిపూల వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. రేపు దీపావళి, ఎల్లుండి నోములను పురస్కరించుకొని ప్రజలు బంతి పూలు కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. వరలక్ష్మి వ్రతాన్ని, తలుపులను బంతిపూలతో అలంకరించడం ఆనవాయితీ. డిమాండ్ పెరగడంతో పట్టణంలో బంతిపూలు కిలో రూ. 80 నుంచి రూ.100 చొప్పున విక్రయిస్తున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# అడ్డంకుల్లోకి నెట్టారు...

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీ ఇచ్చేశారు. అస్తవ్యస్త కార్యాచరణతో దాన్ని అడ్డంకుల్లోకి నెట్టారు. అమలు అసలు సాధ్యమా, కాదా సర్కారుకు తెలియదా? చట్టం పట్టదా? రాజ్యాంగం అనేది ఒకటి ఉంటుందనే ఆలోచన లేదా? అయినా తప్పులతడకలతో చట్టాలు, జీవోలు, ఆర్డినెన్స్‌లు చేస్తూ సమస్యను మరింత జటిలం చేశారు. బీసీ రిజర్వేషన్ల హత్యా పాతకం ఎవరిది? అందుకే ఏ సంగతైనా పూర్తిగా తెలియనిదే కీలకమైన చట్టాలను చేయకూడదు. ఇది ఒక్క తెలంగాణ కథే కాదు, దేశమంతటి కథ. ఉత్తుత్తి రిజర్వేషన్ల ఉత్తర్వులతో ఏం లాభం? అసలు సర్కారుకు ఇవ్వాలనే ఉద్దేశం ఉందా?తెలిసితెలిసీ లోపభూయిష్టమైన మార్గంలో రాజ్యాంగ విరుద్ధమైన, సుప్రీంకోర్టు తీర్పులకు వ్యతిరేకమైన వాదనలతో, బిల్లులతో, ఆర్డినెన్స్‌లతో, గవర్నర్ ఆమోద వివాదాలతో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని సర్కారు భ్రష్టుపట్టించింది. తలాతోకా లేకుండా చట్టాలు, జీవోలు తెస్తే ఏం జరుగుతుందో చూడండి. తెలంగాణ హైకోర్టు తాత్కాలిక స్టే ఇచ్చింది. సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. ఎందుకిదంతా? ఇది అక్కరకొచ్చే పనేనా? అసలు విషయం రాష్ట్ర ప్రభుత్వానికీ తెలుసు, కేంద్ర ప్రభుత్వానికీ తెలుసు.తెలంగాణ బీసీ కమిషన్‌కు డెడికేటెడ్ కమిషన్ బాధ్యతలను అప్పగిస్తూ 2024 సెప్టెంబర్ 6న జీవో 199 జారీచేశారు. డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిందేనని 2024 అక్టోబర్ 30న హైకోర్టు చేసిన తీర్పులో రిజర్వేషన్ల స్థిరీకరణకు బూసాని వెంకటేశ్వర్లు నేతృత్వంలో ప్రత్యేకంగా 2024 నవంబర్ 4న డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ జీవో 49 జారీచేశారు. 2024 డిసెంబర్ 5 నుంచి జిల్లాల్లో డెడికెటేడ్ కమిషన్ బహిరంగ విచారణ చేసింది. ఇంటింటి సర్వే గణాంకాలను డెడికేటెడ్ కమిషన్ 2025 ఫిబ్రవరి 6న రాష్ట్ర ప్రభుత్వానికి వివరించింది. ఫిబ్రవరి 27న ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. తెలంగాణ కులగణన: బీసీ కమిషన్ నివేదిక లేకుండానే బీసీలకు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. ఇక బిల్ నంబర్ 4 ద్వారా రాజకీయ రిజర్వేషన్లను పెంచింది. డెడికేటెడ్ కమిషన్ సిఫారసుల మేరకు అంటూ బిల్లులో చేర్చారు. విద్య, ఉపాధి, ఉద్యోగ రిజర్వేషన్ల కల్పనకు డెడికేటెడ్ కమిషన్ అధ్యయనం చేసి, సిఫారసులు చేసేందుకు ఎక్కడా అధికారాలు లేవు. ప్రభుత్వం కూడా ఆ మేరకు డెడికేటెడ్ కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేయకపోవడం ఆశ్చర్యం. ఎందుకింత రహస్యం? బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ సమర్పించిన నివేదికలను సైతం తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా బహిర్గతం చేసిందా? ఎందుకు చేయలేదు? అవేమైనా రహస్య పత్రాలా? అంతేకాదు, కేవలం పంచాయతీ ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల స్థిరీకరణకు సంబంధించిన నివేదికనే తెప్పించుకుంది. కానీ, ప్రభుత్వం ఆ ఒక్క నివేదిక ఆధారంగా పంచాయతీ, మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు వర్తించేలా చట్టం చేసింది. బీసీ రిజర్వేషన్లలో ఏ క్యాటగిరీ వాటా ఎంతనేది కూడా ప్రకటించలేదు. అశాస్త్రీయంగా, అహేతుకమైన గణాంకాలతో, అశాస్త్రీయ పద్ధతులతో కావాలనే చట్టాన్ని చేశారంటే ఏమనాలి? ఆర్డినెన్స్ ద్వారా బిల్లులను అమలు చేయాలని, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర క్యాబినెట్‌లో నిర్ణయించారు. రాష్ట్రపతి, గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులపై నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదు. అలా చేసే నిర్ణయాలు నిలబడవు కూడా. తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మధ్య స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం, ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 9 శాతం మొత్తం 69 శాతం రిజర్వేషన్లు, అదేవిధంగా విద్య, ఉద్యోగాల్లో కూడా అవే రిజర్వేషన్లు అమలు చేస్తామని రెండు ప్రత్యేక చట్టాలు తెచ్చారు. ఉభయ సభల్లో బిల్లులు పాస్ చేసుకున్నరు. ఆర్టికల్ 31సీ కింద రాష్ట్రపతికి పంపారు. అంతవరకు బాగానే ఉంది. రాష్ట్రపతికి నేరుగా బిల్లు పంపటానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభకు అధికారం ఉందా? లేదు కదా. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి ఆమోదం పొందితేనే బిల్లుకు సంపూర్ణ చట్టబద్ధత వస్తుంది. బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపారు. ఒక కాపీ రాష్ట్రపతికి పంపారు. ఈ బిల్లుపై కేంద్ర క్యాబినెట్‌లో చర్చించారా? తెలంగాణ ప్రభుత్వం పంపిన బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చడానికి కేంద్ర ఉభయసభలు అంగీకరించాయా? దాన్ని రాష్ట్రపతికి పంపించారా? కేంద్రప్రభుత్వం అసలు దీని గురించి చర్చించిందా? అంగీకరించిందా? 342ఏ (3) ప్రకారం ప్రతి రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసుకొని, ఓబీసీలను గుర్తించి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై సొంతంగా నిర్ణయం తీసుకోవచ్చు. అయితే అందుకు రాజ్యాంగ సవరణ, రాష్ట్రపతి ఆమోదం అవసరం ఉంటుంది కదా. ఆర్టికల్ 242డీ (6), 242టీ (6) కింద బీసీలకు కూడా జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ కులాల తరహాలో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ కావాలి. లేదంటే రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలి. కానీ, అంతకంటే ముందు రాజ్యాంగపరంగా కొన్ని విధివిధానాలు ఉన్నాయి. కులగణన చేసిన తర్వాత ఎక్స్‌పర్ట్ కమిటీ వేశారు. సరే కానీ, సర్వే కమిషన్ వేశారా? 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయడానికి ఆర్డినెన్స్ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. అవన్నీ కలుపుకొని 67 శాతం అమలు చేస్తామంటున్నారు. రిజర్వేషన్ల సమస్యపై గత అనుభవాల గురించి తెలిసీ ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ రిజర్వేషన్లను పెంచుతామని హామీ ఇచ్చారు. బీహార్‌లో రాజ్యాంగబద్ధంగా వెళ్లినా 50 శాతం రిజర్వేషన్ పరిమితికి మించింది కాబట్టి, రాజ్యాంగ వ్యతిరేకమని అంటూ ఆ రిజర్వేషన్లను అక్కడి హైకోర్టు కొట్టివేసింది. దీని మీద బీహార్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వెళ్తే ధర్మాసనం స్టే ఆర్డర్ ఇవ్వలేదు. ఇప్పటికీ సుప్రీంకోర్టులో బీహార్ రిజర్వేషన్ల కేసు పెండింగ్‌లో ఉన్నది.సుప్రీంకోర్టు మార్గదర్శకాలు: తెలంగాణ బీసీ కమిషన్‌కు డెడికేటెడ్ కమిషన్ బాధ్యతలను అప్పగిస్తూ 2024 సెప్టెంబర్ 6న జీవో 199 జారీచేశారు. డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిందేనని 2024 అక్టోబర్ 30న హైకోర్టు చేసిన తీర్పులో రిజర్వేషన్ల స్థిరీకరణకు బూసాని వెంకటేశ్వర్లు నేతృత్వంలో ప్రత్యేకంగా 2024 నవంబర్ 4న డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ జీవో 49 జారీచేశారు. 2024 డిసెంబర్ 5 నుంచి జిల్లాల్లో డెడికెటేడ్ కమిషన్ బహిరంగ విచారణ చేసింది. ఇంటింటి సర్వే గణాంకాలను డెడికేటెడ్ కమిషన్ 2025 ఫిబ్రవరి 6న రాష్ట్ర ప్రభుత్వానికి వివరించింది. ఫిబ్రవరి 27న ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. సర్వే సక్రమంగా చేసినట్టేనా?: గణాంకాల సేకరణ చట్టం 2008 ప్రకారం సర్వే నిర్వహించాలన్నా కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉంది. 1952 రిజిస్ట్రార్ ఆఫ్ ఎంక్వైరీస్ చట్టం ప్రకారం స్వయం ప్రతిపత్తి కలిగిన కమిషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు, గణాంకాల సేకరణకు ఒక ప్రభుత్వ శాఖను నోడల్ డిపార్ట్‌మెంట్‌గా గుర్తించి, నోడల్ ఆఫీసర్‌ను, కమిషన్‌కు సెక్రటరీని నియమించాల్సి ఉంటుంది. నేషనల్ ప్లానింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ డిపార్ట్‌మెంట్, స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్‌ఎస్‌ఎస్‌వో తదితర విభాగాల నుంచి రాష్ట్రానికి చెందిన తాజా ఇండ్ల జాబితాను, బ్లాక్‌వారీగా రూపొందించిన హౌసింగ్ మ్యాపులను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ఇక సర్వే ప్రశ్నావళి రూపకల్పనకు సంబంధించి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంది. సేకరించిన డేటాను కూడా అందుబాటులో ఉన్న ప్రామాణికమైన డాటాను ఉపయోగించి ఓటర్, ఆధార్ జాబితాలు, రేషన్‌కార్డుదారులు మొదలైన వాటితో విశ్లేషించాల్సి ఉంది. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ ఉపాధి, రాజకీయ అవకాశాలకు సంబంధించిన స్థితిగతులను తులనాత్మకంగా అధ్యయనం చేయాల్సి ఉంది. చివరికి అన్నింటినీ క్రోడీకరించి, విశ్లేషించి తుది నివేదికను రూపొందించాలి. క్యాబినెట్ ఆమోదం పొందాల్సి ఉంది. కమిషన్ పనిని జీవోతో సాధిస్తారా?: సర్వే బాధ్యతలను ప్రత్యేక కమిషన్‌కు కాకుండా, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌కు సర్కార్ అప్పగించింది. ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టమైన వివరాలను ఎక్కడా పేర్కొనలేదు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఇంటింటి సర్వే (సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కులాలవారీగా) అని మాత్రమే పేర్కొన్నది. ఎందుకోసం చేస్తున్నామనేది ఎక్కడా పేర్కొనలేదు. క్యాబినెట్, ఆపై అసెంబ్లీలో చేసిన తీర్మానాలను మాత్రమే రిఫరెన్స్‌గా ఇచ్చింది. కానీ, సమగ్ర ఇంటింటి సర్వే కోసం బీసీ సంక్షేమ శాఖ మార్చి నెలలో జారీచేసిన జీవో 26ను మాత్రం ఎక్కడా రిఫర్ చేయలేదు.

## మెగా జాబ్ మేళా పై విస్తృత ప్రచారం కల్పించండి

**ఫ్లెక్సీ బ్యానర్లు,హోర్డింగులు,గోడపత్రికలు ఏర్పాటు చేయండి**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఒక గొప్ప అవకాశం**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

అక్షరకలం నల్గొండ


ఈనెల 25న హుజూర్నగర్ లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన మెగా జాబ్ మేళా నిర్వహణపై అదనపు



కలెక్టర్ కె. సీతారామారావు తో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి,కోదాడ ఎం ఎల్ ఏ ఉత్తమ్ పద్మావతి లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ నెల 25 న హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ ( సబ్ రిజిస్టర్ కార్యాలయం వెనక) లో ఉదయం 8 గంటలనుండి జాబ్ మేళా ను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.ఈ జాబ్ మేళాకు రాష్ట్రంలోని 150 పెద్ద, పెద్ద కంపెనీలు రానున్నాయని, 5000 వరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని ఆయన వెల్లడించారు. ఈ జాబ్ మేళాకు ఎస్ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, పిజి, ఐటిఐ, డిప్లొమా, ఎంబిఏ, బి టెక్, ఫార్మసీ, తదితర కోర్సులలో ఉత్తీర్ణత కలిగిన, 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయసున్న నిరుద్యోగ యువత అర్హులని వివరించారు. అందువల్ల ఈ జాబ్ మేళాలను జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకుగాను ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగులు, కరపత్రాలను పెద్ద ఎత్తున ముద్రించాలని, అన్ని పట్టణాలలో జన సమ్మర్థం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ఫ్లెక్సీ బ్యానర్లు, హోర్డింగులు ఏర్పాటు చేయాలని, గోడపత్రికలను బస్సులు కళాశాలల వద్ద అతికించాలని చెప్పారు. జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, జాబ్ మేళా నిర్వహించనున్న పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కనే ఉన్న స్వర్ణ వేదిక ఫంక్షన్ హాలులో ఉదయం అల్పాహారం మొదలుకొని, మధ్యాహ్న భోజనము, అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిరుద్యోగ యువత జాబ్ మేళాకు వచ్చి ఉద్యోగాలు పొందే విధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, జాబ్ మేళా హాజరయ్యే వారు 5 సెట్ల రెజ్యూమ్ తో పాటు , ఇటీవలి కాలంలో తీసుకున్న రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో సహా హాజరుకావాలని కోరారు. నిరుద్యోగ యువత ఉన్న చోటు నుండే క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. జాబ్ మేళా నిర్వహణపై ఈ నెల 22 న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉదయం 11 గంటలకు సూర్యాపేటలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులతో సమావేశం నిర్వహించనున్నారని, అందువల్ల ఈ సమావేశానికి ప్రిన్సిపల్స్ అందరూ హాజరుకావాలని, సూర్యపేట తో పాటు, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల ఇంటర్మీడియట్ విద్యాధికారులతో సమన్వయం చేసుకొని అందరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు జాబ్ మేళా నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రత్యేకించి వారి పరిధిలోని అన్ని కూడళ్ళు, బస్టాండ్లు, జన సమర్థం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు ఏర్పాటు చేయించాలన్నారు. అన్ని బస్సులకు పోస్టర్లు అతికించేలా చూడాలని, ఆర్టీసీని రీజినల్ మేనేజర్ ను ఆదేశించారు. అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిఆర్డిఓ, జిల్లా పరిశ్రమల మేనేజర్, జిల్లా ఇంటర్ వైద్యాధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఉపాధి కల్పనాధికారి, ఆర్టిసి ఆర్ఎం, తదితరులు, హాజరయ్యారు.

## విద్యుత్ సరఫరా అంతరాయం కలవకుండా చూడాలి... మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్...

మెదక్, అక్టోబర్ 19 (అక్షర కలం ):-



విద్యుత్ సరఫరా కొనసాగాలని, సరఫరా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మెదక్ మండలంలో పాతూరు





సబ్ స్టేషన్ ను కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యుత్ శాఖ సిబ్బందిని కలిసి విద్యుత్ సరఫరా తీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా కొనసాగించాలంటూ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు...

**- తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్...**

అంధకారాన్ని పారద్రోలే మహా పర్వదినమైన దీపావళి సందర్భంగా గ్రామప్రజలకు దీపావళి శుభాకాంక్షలు. తాజా మాజీ సర్పంచ్ స్వర్ణలత బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ



ఈ దీపావళి పండుగ ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐక్యత మరియు అభివృద్ధి దీపాల వెలుగుల వలె విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో సమృద్ధిగా ఉండాలని ఆ దుర్గ భవాని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని తెలిపారు . ఈ దీపావళి పండుగ వెలుగులు మన గ్రామానికి మరింత వెలుగులు తెచ్చేలా, అభివృద్ధి పథంలో ముందుకు నడిపేలా మారాలని ఆశిస్తున్నాను. గ్రామప్రజలంతా కుటుంబ సభ్యులతో కలసి ఈ పర్వదినాన్ని సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్న. ప్రతి ఇంట్లో పిల్లలు టపాసులు కాల్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని స్వర్ణలత భాగ్యరాజ్ తెలిపారు.

## సురక్షిత దీపావళి కోసం నారాయణపేట జిల్లా పోలీస్ సమగ్ర మార్గదర్శకాలు:

**-జిలా ప్రజలకు దీపావళి పండుగ శు భాకాంక్షలు.**

**- ఎస్పీ డాక్టర్ వినీత్**

అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్: 19.
దీపావళి పండుగను సురక్షితంగా, ప్రశాంతంగా మరియు ప్రమాదరహితంగా జరుపుకునేందుకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ తరఫున జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ప్రజలకు భద్రతా మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. అగ్నిప్రమాదాలు, గాయాలు మరియు శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి బాధ్యతాయుతంగా జరుపుకోవాల్సిన అవసరాన్ని తెలిపారు.

–బాణసంచా భద్రతా సూచనలు.

లైసెన్స్ పొందిన విక్రేతల నుండి మాత్రమే కొనుగోలు చేయాలి. బహిరంగ ప్రదేశాలలో మాత్రమే కాల్చాలి, మండే పదార్థాలకు దూరంగా. సింథటిక్ దుస్తులు కాకుండా కాటన్ దుస్తులు ధరించాలి పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పటాకులు కాల్చాలి నీరు, ఇసుక లేదా అగ్నిమాపక యంత్రం సిద్ధంగా ఉంచాలి. .'డడ్' క్రాకర్లను తిరిగి వెలిగించరాదు. 15-20 నిమిషాల తరువాత నీటిలో నానబెట్టాలి. ఇళ్లలో, టెర్రస్‌లపై లేదా మూసివేసిన ప్రదేశాలలో పటాకులు పేల్చరాదు, జంతువులు లేదా మనుషుల వైపు పటాకులు విసరరాదు. దీపాలు మరియు లైటింగ్ భద్రత దియాలు, కొవ్వొత్తులు స్థిరమైన, మండని ఉపరితలాలపై ఉంచాలి.
కర్టెన్లు, కాగితపు అలంకరణలు, విద్యుత్ వైర్లకు దూరంగా ఉంచాలి వెలిగించిన దీపాలను గమనించకుండా వదిలి పెట్టరాదు.నాణ్యత కలిగిన విద్యుత్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి మరియు సాకెట్లను ఓవర్‌లోడ్ చేయరాదు.
శబ్దం మరియు పర్యావరణ పరిరక్షణ సుప్రీంకోర్టు ఆదేశించిన సమయ పరిమితులు పాటించాలి.
ఆసుపత్రులు, విద్యాసంస్థల సమీపంలో పటాకులు పేల్చరాదు గ్రీన్ క్రాకర్లు (పర్యావరణహిత పటాకులు) వాడటానికి ప్రజలను ప్రోత్సహించారు.
అత్యవసర సంప్రదింపు నంబర్లు
పోలీస్ కంట్రోల్ రూమ్ (%ూజ=): 100 శీతీ 8712670399
%ఫైర్ కంట్రోల్ రూమ్: 101
ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (%జు=ూూ): 112
%జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ
ప్రజల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యం. పటాకులను జాగ్రత్తగా ఉపయోగించి, చట్టపరంగా మరియు బాధ్యతాయుతంగా ఈ దీపావళిని జరుపుకోవాలని తెలిపారు.
మీ జాగ్రత్త – మీ కుటుంబ సురక్షకు హామీ."
నారాయణపేట పోలీస్ శాఖ చట్టం, శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజలకు సురక్షితమైన, ఆనందభరితమైన దీపావళి కావాలని ఆకాంక్షిస్తోంది.

## 'ఆపరేషన్ సిందూర్'పై ఫేక్ న్యూస్ ప్రచారం...

**ఇద్దరు జర్నలిస్టులకు అవార్డులు ఇచ్చిన పాక్ ప్రభుత్వం**

**భారత్‌తో సైనిక ఘర్షణ వేళ తప్పుడు ప్రచారం**

**ఇద్దరు పాక్ మీడియా ప్రతినిధులకు ఉన్నత పురస్కారాలు**

**ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేశారని డీఎఫ్ఆర్ఏసీ నివేదిక**

**వీడియో గేమ్ ఫుటేజ్‌ను వాడిన ఖమర్ చీమా**

**ఉగ్రవాద సంస్థ నేతతో చీమాకు ఉన్న సంబంధాలు**

**మరో జర్నలిస్టుపై పాత లైంగిక వేధింపుల ఆరోపణలు**

పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో తప్పుడు సమాచారాన్ని, విద్వేషపూరిత ప్రచారాన్ని వ్యాప్తి చేసిన ఇద్దరు మీడియా ప్రతినిధులను పాక్ ప్రభుత్వం అవార్డులతో సత్కరించింది. ఈ చర్యపై మీడియా వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వివరాల్లోకి వెళితే, ఖమర్ చీమా, వజాహత్ కజ్మీ అనే ఇద్దరు జర్నలిస్టులకు ఈ పురస్కారాలు దక్కాయి. 'ఆపరేషన్ బున్యాద్ అల్ మర్సూస్' (భారత్-పాక్ ఘర్షణకు పాక్ పెట్టుకున్న పేరు) సమయంలో వారి మీడియా సేవలను ప్రశంసిస్తూ, ఖమర్ చీమాకు 'తమ్ఘా-ఏ-ఇంతియాజ్' పురస్కారాన్ని అందించారు. సింధ్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా కజ్మీ స్మారక పురస్కారాన్ని అందుకున్నారు.అయితే, డిజిటల్ ఫోరెన్సిక్ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ సెంటర్ దర్యాప్తులో దీనికి పూర్తి భిన్నమైన వాస్తవాలు వెలుగులోకి వచ్చాయని డిస్ఇన్ఫర్మేషన్ కమిషన్ తెలిపింది. వీరిద్దరూ వాస్తవాలను వక్రీకరిస్తూ, ఉద్దేశపూర్వకంగా నకిలీ వార్తలను ప్రచారం చేశారని తమ నివేదికలో స్పష్టం చేసింది.ఘర్షణ సమయంలో ఖమర్ చీమా.. భారత విమానాలను కూల్చివేశామని, క్షిపణి వ్యవస్థలను ధ్వంసం చేశామని పదేపదే తప్పుడు ప్రకటనలు చేశారు. భారత వాయుసేనను అవమానించేందుకు ఏకంగా ఓ వీడియో గేమ్ ఫుటేజీని నిజమైన యుద్ధ దృశ్యాలుగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసి సంచలనం సృష్టించారు. అంతేకాకుండా, అమెరికా నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన ఖారీ మహమ్మద్ యాకూబ్ షేక్‌తో చీమాకు సంబంధాలు ఉన్నాయని కూడా ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు, వజాహత్ కజ్మీ తన పాత మీడియా సంబంధాలను ఉపయోగించుకుని అసత్య కథనాలను పెద్ద ఎత్తున వ్యాప్తి చేశారు. గతంలో భారత క్రికెటర్ అర్షదీప్ సింగ్ క్యాచ్ వదిలేసిన ఘటనపై మతపరమైన వ్యాఖ్యలు చేసి వివాదాల్లో చిక్కుకున్నారు. దీనికి తోడు, 2016లో ఆయనపై ఓ ప్రముఖ పత్రికలో వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చాయి.ఇలా తప్పుడు ప్రచారాలు, నైతికంగా వివాదాస్పదమైన ప్రవర్తనతో సంబంధం ఉన్న వ్యక్తులను గౌరవించడం ద్వారా, పాకిస్థాన్ ప్రభుత్వం అసత్య ప్రచారానికి అధికారికంగా మద్దతు తెలుపుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## తమిళనాడులో కొత్త రాజకీయ పార్టీ... ఈసీకి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు

**తమిళనాడులో కొత్తగా ఏర్పాటైన రాజకీయ పార్టీ**

**రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని హైకోర్టులో పిటిషన్**

**2026 ఎన్నికల్లోపు ఉమ్మడి గుర్తు కోసమే ఈ ప్రయత్నం**

**విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు**

**ఆరు వారాల్లోగా వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఈసీకి స్పష్టం**

**తమిళనాడు సీఈఓ నుంచి నివేదిక కోసం ఎదురుచూస్తున్నామన్న ఈసీ**

తమిళనాడులో కొత్తగా ఏర్పాటైన ఒక రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఢిల్లీ హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీఐ) ఆదేశించింది. సభ్యుల వెరిఫికేషన్ ప్రక్రియను ఆరు వారాల్లోగా పూర్తి చేసి, రిజిస్ట్రేషన్‌పై తదుపరి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.వివరాల్లోకి వెళితే, తమిళనాడులోని కోయంబత్తూరులో ఈ ఏడాది ఏప్రిల్ 9న 'పార్టీ ఫర్ ది రైట్స్ ఆఫ్ అదర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్' అనే రాజకీయ పార్టీ ఏర్పాటైంది. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 29ఏ కింద పార్టీ రిజిస్ట్రేషన్ కోసం దాని అధ్యక్షుడు రత్న సభాపతి ఏప్రిల్ 29న ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని, త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఉమ్మడి గుర్తుపై పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతుందని ఆందోళన చెందుతూ ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై జస్టిస్ మినీ పుష్కర్ణ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. "తమిళనాడులో 2026 జనవరిలో అసెంబ్లీ ఎన్నికల ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## భారత్- ఆస్ట్రేలియా వన్డే

### పెర్త్ వేదికగా జరగనున్న తొలి వన్డే

### రోహిత్, విరాట్ పైనా అందరి దృష్టి

### ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ షురూ..

### తొలి వన్డేకు వర్షం అడ్డంకి!

భారత్, ఆస్ట్రేలియా మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ నేడు ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో శుభ్‌మన్ గిల్ టీమిండియా వన్డే కెప్టెన్‌గా అరంగేట్రం చేయనున్నాడు. టీమిండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా ఈ సిరీస్‌లో భాగం కానున్నారు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత రోకో ద్వయం మొదటిసారిగా మైదానంలోకి అడుగు పెడుతున్నారు. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఇప్పుడు శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో ఆడనున్నారు. గత ఏడెనిమిదేళ్లుగా కోహ్లీ కెప్టెన్సీలో రోహిత్, హిట్ మ్యాన్ కెప్టెన్సీలో కోహ్లీ ఆడారని తెలిసిందే. ఇప్పుడు గిల్ సారథ్యంలో వీరు ఆటనుండటం ప్రత్యేకత. మరోవైపు భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ, కొత్త వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మధ్య స్టేడియంలో జరిగిన సుదీర్ఘ సంభాషణ క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. పెర్త్ వన్డే ప్రారంభానికి ముందు పిచ్‌పై ఇద్దరూ కలిసి మాట్లాడుకోవడం.. అందులో రోహిత్ అన్నయ్యలా సలహాలు ఇస్తుంటే.. శుభ్‌మన్ గిల్ వాటిని శ్రద్ధగా చేతులు కట్టుకుని వినడం కనిపించింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఆస్ట్రేలియా పర్యటన కోసం జట్టు ఎంపిక తర్వాత రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి ఆ బాధ్యతలను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించడంపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ నిర్ణయం రోహిత్ శర్మను అవమానించడమేనని కొందరు అభిమానులు, మాజీ క్రికెటర్లు విమర్శించారు. అంతే కాకుండా దీని కారణంగా రోహిత్, గిల్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయనే పుకార్లు కూడా వ్యాపించాయి. అయితే పెర్త్ వేదికగా జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తొలి పోరుకు ముందు వారిద్దరి మధ్య జరిగిన ఈ సంభాషణ అటువంటి పుకార్లన్నింటికీ తెరదించింది. తొలి వన్డే కోసం రోహిత్ శర్మ ముందుగా పెర్త్ పిచ్‌ను పరిశీలించడానికి వెళ్లారు. అక్కడ భారత జట్టు పర్ఫార్మెన్స్ అనలిస్ట్ హరి ప్రసాద్ మోహన్‌తో కలిసి పిచ్ స్వభావం గురించి మాట్లాడుకుంటుండగా.. కొత్త వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా అక్కడికి వచ్చారు. రోహిత్ శర్మ హరి ప్రసాద్‌తో హరిప్రసాద్ తో సంభాషణను కొనసాగిస్తూనే.. శుభ్‌మన్ గిల్‌కు కూడా పిచ్ పరిస్థితులు, ఆస్ట్రేలియా వాతావరణంలో ఎలా ఆడాలనే దానిపై కొన్ని ముఖ్యమైన విషయాలను వివరించారు.

ఈ సంభాషణలో ఇద్దరి మధ్య ఎలాంటి విషయాలు చర్చకు వచ్చాయో తెలియకపోయినా.. రోహిత్ శర్మ ఎంతో ప్రేమగా, ఓ సీనియర్ ఆటగాడిలా, మార్గదర్శకుడిలా సలహాలు ఇవ్వడం.. గిల్ వాటిని ఏకాగ్రతతో చేతులు కట్టుకుని శ్రద్ధగా వినడం చూస్తుంటే వారిద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని, బలమైన బంధం ఉందని స్పష్టమైంది. ఆస్ట్రేలియాకు బయలుదేరే ముందు కూడా వీరిద్దరి మధ్య స్నేహపూర్వక వాతావరణం కనపించింది. బీసీసీఐ సోషల్ మీడియాలో పంచుకున్న ఓ వీడియోలో రోహిత్ శర్మ శుభ్‌మన్ గిల్‌ను ఎంతో ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఆ సమయంలో రోహిత్... "అరే హీరో, క్యా హాల్ హై భాయ్?" (అరే హీరో, ఎలా ఉన్నావ్?) అని అడగడం వినిపించింది. ఇది కూడా అభిమానుల హృదయాలను తాకింది. రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌కు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత ఆయన ఆ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. అంతేకాకుండా, ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో, రోహిత్ శర్మ ఇకపై వన్డే ఫార్మాట్‌లో మాత్రమే టీమ్ ఇండియా తరపున ఆటగాడిగా కొనసాగనున్నారు. యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు సీనియర్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి అనుభవజ్ఞుల మద్దతు లభించడం జట్టుకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కాగా పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో ఆస్ట్రేలియా జట్టుకు అద్భుతమైన రికార్డు ఉంది. కంగారూ జట్టు ఈ మైదానంలో ఇప్పటివరకు ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఓడిపోలేదు. ఆస్ట్రేలియా ఇక్కడ ఆడిన మూడు వన్డే మ్యాచ్‌లలోనూ విజయం సాధించింది. భారత జట్టు ఈ మైదానంలో ఇప్పటివరకు ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఆడలేదు. భారత్, ఆస్ట్రేలియా కెప్టెన్లు ఈ రికార్డును దృష్టిలో ఉంచుకుని, వర్షం ప్రభావం పడకముందే తమ ప్రణాళికలను అమలు చేయడానికి సిద్ధంగా ఉండాలి. ఏదేమైనా, వర్షం కారణంగా ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ ఉత్సాహం తగ్గే అవకాశం ఉండటంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు. మ్యాచ్ సమయానికి వర్షం పడే అవకాశాలు ఉన్నట్లు అక్కడి వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. పెర్త్ వేదికగా జరగనున్న భారత్- ఆసీస్ తొలి వన్డేకు వరుణుడు అడ్డంకిగా మారే ఛాన్స్ ఉంది. మ్యాచ్ సమయానికి వర్షం కురుస్తుందని అంచనాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా వాతావరణ శాఖ నివేదిక ప్రకారం 63 శాతం



వర్షం కురిసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా సమయం ప్రకారం ఉదయం 11:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే అదే సమయంలో సమయంలో వర్షం జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. అయితే ఈ విషయంలో ఫ్యాన్స్?కు ఆనందం కలిగించే వార్త ఏంటంటే, వర్షం వల్ల మ్యాచ్ మొత్తంగా రద్దయ్యే ప్రమాదం లేదట. ప్రారంభం సమయం జల్లులు పడే అవకాశం ఉందట. అంతేకానీ మ్యాచ్ పూర్తిదా రద్దయ్యే ప్రమాదం ఏమీ లేదని తెలుస్తోంది. కాకపోతే స్వల్ప వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభం అవుతుందట. ఇక ఆ తర్వాత ఏ మాత్రం వర్షం కురిసే అవకాశాలు లేవని వాతావరణ శాఖ అభిప్రాయపడుతుంది. పెర్త్ స్టేడియంలోని పిచ్ తరచుగా ఫాస్ట్ బౌలర్లకు స్వర్గధామంగా ఉంటుంది. పేసర్లకు అనుకున్నంత పేస్, బౌన్స్ లభిస్తుంది. దీన్ని ఉపయోగించుకుని బ్యాటర్లను ఇబ్బంది పెట్టాలని చూస్తారు. ముఖ్యంగా మ్యాచ్ ప్రారంభంలో ఇది ఎక్కువగా ఉంటుంది. టాస్ నెగ్గిన జట్టు బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. ఇక్కడ ఇప్పటిదాకా 6 వన్డేలు జరిగాయి. ఇందులో అత్యధికంగా ఐదుసార్లు ఛేజింగ్ చేసిన జట్టే నెగ్గింది. ఒకసారి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ గెలిచింది. ఫస్ట్ ఇన్నింగ్స్ సగటుకు స్కోర్ 172 పరుగులు కాగా, రెండో ఇన్నింగ్స్? యావరేజ్ 171 రన్స్. ఇక్కడ 259 పరుగులు అత్యధిక టాప్ స్కోర్.


జట్లు అంచనా:

టీమ్‌ఇండియా జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీశ్ కుమార్, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రానా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్‌ఆస్ట్రేలియా జట్టు : మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కోనోలీ, బెన్ ద్వార్షుషస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమాన్, మార్నస్ లాబుషేన్, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్, మాథ్యూ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్

## క్రికెట్‌ను నాశనం చేయాలని పాక్ ప్లాన్ చేస్తోంది

### మాజీ కెప్టెన్ కరీం సాదిక్ సంచలన వ్యాఖ్యలు

అంతర్జాతీయ క్రికెట్‌లో రాజకీయాలు, సరిహద్దు వివాదాలు తరచుగా క్రీడా స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయి. తాజాగా, ఆఫ్ఘనిస్తాన్ మాజీ కెప్టెన్ కరీం సాదిక్ పాకిస్తాన్‌పై చేసిన సంచలన వ్యాఖ్యలు క్రీడా ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించాయి. తమ దేశంలోని పౌరులు, ముఖ్యంగా స్థానిక క్రికెటర్లపై జరిగిన దాడిని ఖండిస్తూ, "పాకిస్తాన్ క్రికెట్‌నే నాశనం చేయాలనుకుంటోంది" అని ఆయన ఆరోపించారు. పాకిస్తాన్ జరిపిన "పిరికిపంద దాడి" లో ఆఫ్ఘనిస్తాన్‌లోని ఉర్గున్ జిల్లాలో అమాయక పౌరులతో పాటు ముగ్గురు స్థానిక క్రికెటర్లు కబీర్ , సిబ్ఘతుల్లా, హరూన్ మరణించినట్లు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు ధృవీకరించింది. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కరీం సాదిక్, మృతి చెందిన యువ క్రికెటర్లు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్‌కు భవిష్యత్తు అని పేర్కొన్నారు. సాదిక్ మాట్లాడుతూ, "మాకు దాడులంటే భయం లేదు. మా ప్రధాన క్రికెటర్లు ముగ్గురు, మైనర్ క్రికెటర్లు ఐదుగురు చనిపోయారు. మా పిల్లలు పేద కుటుంబాల నుంచి వచ్చారు. వారిని చంపడం ద్వారా పాకిస్తాన్ పిరికిపంద చర్యకు పాల్పడింది. కానీ ఇవేవీ క్రికెట్‌ను ఆపలేవు, మేం ఆడటం కొనసాగిస్తాం" అని దృఢంగా చెప్పారు. ఈ ఘోరం నేపథ్యంలో,



ఆఫ్ఘనిస్తాన్ జట్టు పాకిస్తాన్ ఆటగాళ్లతో ఇకపై షేక్ హ్యాండ్స్ కూడా ఇవ్వదని సాదిక్ స్పష్టం చేశారు. ఇటీవల ఆసియా కప్‌లో భారతదేశం తీసుకున్న వైఖరిని ఆదర్శంగా తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. "భారత్ లాగే, మేమూ ఇకపై పాకిస్తాన్‌తో షేక్ హ్యాండ్స్ ఇవ్వం" అని ఆయన తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్‌లో సుమారు 2,000 చిన్న, పెద్ద క్లబ్‌లు ఉన్నాయని, మరణించిన ఈ యువ క్రికెటర్లు తమ ప్రాంతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించే



స్థాయికి చేరుకునే అవకాశం ఉందని కరీం సాదిక్ వివరించారు. "క్రికెటర్లు ప్రపంచాన్ని ఏకం చేయడానికి కృషి చేస్తారు. కానీ పాకిస్తాన్ క్రికెట్‌నే నాశనం చేయాలనుకుంటోంది. ఎంతో మంది అమాయక జీవితాలు కోల్పోయారు" అని సాదిక్ తీవ్రంగా విమర్శించారు. "నేను ఉగ్రవాదిని అవుతానా? రషీద్ ఖాన్ ఉగ్రవాది అవుతాడా? మేం పఠాన్‌లం. మా మతమే ప్రేమ. మేం క్రికెట్ ద్వారా ప్రపంచానికి ప్రేమ, స్నేహ సందేశాన్ని పంపుతాం. రాత్రిపూట గెస్ట్‌హౌస్‌లో భోజనం చేస్తున్న క్రికెటర్లపై పిరికిపంద దాడి జరగడం చాలా బాధాకరం," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడికి నిరసనగా, నవంబర్‌లో లాహోర్, రావల్పిండిలలో జరగాల్సిన పాకిస్తాన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్ త్రి-సిరీస్ నుంచి ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు వైదొలిగింది. కరీం సాదిక్‌తో పాటు రషీద్ ఖాన్, ఫజల్‌హక్ ఫారూఖీ, గుల్బదిన్ నైబ్ వంటి అంతర్జాతీయ ఆటగాళ్లు సైతం పౌరుల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## నాలుగు ఓవర్లలో 3 పరుగులు, 6 వికెట్లు..

### హర్ష్ భరద్వాజ్ అద్భుత బౌలింగ్

### 10 పరుగులకే మంగోలియా ఆలౌట్

క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. ముఖ్యంగా టీ20 ఫార్మాట్ వచ్చినప్పటి నుంచి ఏదీ డిసైడ్ చేయలేకపోతున్నారు. కొన్నిసార్లు ఒక జట్టు 300 పరుగులు చేస్తుండంగా, మరికొన్ని స్వల్ప స్కోరుకే ఆలౌట్ అవుతున్నాయి. మంగోలియన్ జట్టు కూడా ఇలాంటిదే సాధించింది. ఐసీసీ పురుషుల టీ20 ఆసియా క్వాలిఫయర్‌లో మంగోలియా జట్టు కేవలం 10 పరుగులకే ఆలౌట్ అయింది. మొత్తం క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. నిజానికి, సెప్టెంబర్ 5, 2024న, ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ ఆసియా క్వాలిఫైయర్ మంగోలియా వర్సెస్ సింగపూర్ మధ్య జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో మంగోలియా మొదట బ్యాటింగ్ చేస్తోంది. మొదటి ఇన్నింగ్స్‌లో జరిగిన సంఘటన క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. సింగపూర్‌తో జరిగిన మ్యాచ్‌లో మంగోలియా కేవలం 10 పరుగులకే ఆలౌట్ అయింది. ఆ మ్యాచ్‌లో సులభంగా ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో మంగోలియా ఇచ్చిన 11 పరుగుల లక్ష్యాన్ని



ఛేదించిన సింగపూర్ జట్టు కేవలం 5 బంతుల్లోనే లక్ష్యాన్ని సాధించి ఈ మ్యాచ్‌లో కొత్త రికార్డు సృష్టించింది. ఈ మ్యాచ్ గురించి చెప్పాలంటే, మంగోలియా మొదట బ్యాటింగ్ చేసింది. ఐదుగురు బ్యాటర్స్ కనీసం ఖాతా కూడా తెరవలేకపోయారు. 13 బంతుల్లో రెండు పరుగులు చేసిన లవ్సన్ జందాయ్ జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రెండు ఎక్స్‌ట్రాలు రావడంతో జట్టు



10 పరుగులు చేయగలిగింది. ఇంకా, జట్టు చేసిన 10 పరుగులలో ఎనిమిది పరుగులను ఆరుగురు బ్యాటర్స్ అందించారు. ఇక మంగోలియా స్కోర్‌కార్డ్‌ను పరిశీలిస్తే, అది సరిగ్గా ఒక టెలిఫోన్ నంబర్ లాగా కనిపిస్తుంది. సున్నాతో ప్రారంభమైనట్లు చూడొచ్చు. మంగోలియాతో జరిగిన మ్యాచ్‌లో సింగపూర్‌కు చెందిన హర్ష్ భరద్వాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. నాలుగు ఓవర్లలో 3 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. అందులో రెండు మెయిడెన్లు కూడా ఉన్నాయి. అక్షయ్ పూరి కూడా నాలుగు ఓవర్లలో 4 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. అందులో ఒక మెయిడెన్ కూడా ఉంది. ఆ విధంగా, మంగోలియా జట్టు మొత్తం 10 పరుగులకే ఆలౌట్ అయింది. మంగోలియా నిర్దేశించిన 11 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన సింగపూర్ ఐదు బంతుల్లోనే ఒక వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. కెప్టెన్ మన్‌ప్రీత్ సింగ్ ఖాతా తెరవలేకపోయాడు. అయితే, విలియం సింప్సన్ రెండు బంతుల్లో 6 పరుగులు, రౌల్ శర్మ రెండు బంతుల్లో 7 పరుగులు చేసి జట్టు విజయాన్ని ఖాయం చేశారు. ఈ మ్యాచ్ వీడియో కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

## మహ్మద్ షమీ డేంజరస్ బౌలింగ్

### రంజీ ట్రోఫీలో అద్భుతంగా 7వికెట్లతో రాణింపు

భారత క్రికెట్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ, అతని ఫిట్‌నెస్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అతను గత ఏడు నెలలుగా టీం ఇండియా తరపున ఆడలేదు. అతని పేలవమైన ఫిట్‌నెస్ దీనికి కారణమని బీసీసీఐ పేర్కొంది. అయినప్పటికీ, షమీ తన ఫిట్‌నెస్‌ను కొనసాగిస్తున్నాడు. అదే సమయంలో, అతను 2025-26 రంజీ ట్రోఫీలో మొదటి రౌండ్‌లో బెంగాల్ తరపున ఆడాడు. తన డేంజరస్ బౌలింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు.



2025-26 రంజీ ట్రోఫీ తొలి రౌండ్‌లో, మహమ్మద్ షమీ ఉత్తరాఖండ్‌తో ఆడాడు. అతను రెండు ఇన్నింగ్స్‌లలోనూ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో, షమీ 14.5 ఓవర్లు బౌలింగ్ చేసి 37 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు. విశేషమేమిటంటే, అతను ఈ మూడు వికెట్లను కేవలం నాలుగు బంతుల్లోనే తీసుకున్నాడు. అతను తన 15వ ఓవర్ రెండవ బంతికి తన మొదటి వికెట్‌ను పొందాడు. ఫిల్ దాని తర్వాత మూడవ, ఐదవ బంతుల్లో మరో వికెట్‌ను తీసుకున్నాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో కూడా మహమ్మద్ షమీ విధ్వంసం సృష్టించాడు. అతను 24.4 ఓవర్లు బౌలింగ్ చేసి, 38 పరుగులు ఇచ్చి, నలుగురు బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేశాడు. అంటే మహమ్మద్ షమీ ఈ మ్యాచ్‌లో మొత్తం ఏడు వికెట్లు పడగొట్టాడు. దాదాపు 40 ఓవర్లు బౌలింగ్ చేయడం ద్వారా అతను తన ఫిట్‌నెస్‌ను కూడా పరీక్షించుకున్నాడు. ఈ ఫీట్ చాలా చర్చకు దారితీసింది. ఈ మ్యాచ్‌లో తన జట్టు తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ కూడా అతను. రాబోయే మ్యాచ్‌లలో షమీ తన ఫిట్‌నెస్, ఫామ్‌ను కొనసాగిస్తే, అతను టీమ్ ఇండియాకు తిరిగి వస్తాడని భావిస్తున్నారు.

# పంటకు పెట్టుబడేది

## జిల్లా వ్యాప్తంగా 5.42 లక్షల మంది రైతులు.. రావాల్సినది రూ.624 కోట్లు

## ఇప్పటి వరకు ఇచ్చింది 1.14 లక్షల మందికి రూ.26.94 కోట్లు మాత్రమే..

యాసంగి సీజన్ రైతు బంధు సాయం కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. సీజన్ ఇప్పటికే ప్రారంభం కాగా కొత్త ప్రభుత్వం ఈ నెల 10 నుంచి పెట్టుబడి సాయం ఇవ్వడం షురూ చేసింది. కానీ.. అందరికీ డబ్బులు పడకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. జిల్లాలో 5.42 లక్షల మంది రైతులకు రూ.624 కోట్ల పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం తొలి రోజే 1.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే రైతుల అందాయి.

### పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం..

పంట పెట్టుబడి కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సీజన్‌లో ఎకరానికి 5 వేల రూపాయలు రైతులందరి ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ యాసంగి సీజన్‌కు కూడా రైతు బంధు ఇచ్చే ప్రయత్నం చేయగా, కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ నిలిపివేసింది. అయితే.. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దాన్ని అమలు చేయడంలేదు. పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5వేలు ఇస్తున్నది.ఈ నెల 3న కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు ఈ నెల 10నుంచి రైతు బంధు ఇస్తామని చెప్పి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రారంభించింది. కానీ.. జిల్లా వ్యాప్తంగా 5,42,406 మంది రైతులకు రూ.624,14,84,629 పెట్టుబడి సాయం ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1,14,542 మంది రైతులకు రూ.26,94,65,516 మాత్రమే జమ చేసింది. ఒక గుంట జాగా నుంచి ప్రారంభం చేసి ఇప్పటి వరకు ఎకరం భూమి ఉన్న వారికి జమ చేసినట్లు తెలుస్తున్నది.

### గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు..

కేసీఆర్ ప్రభుత్వం గత యాసంగి సీజన్‌లో తొలి రోజే రూ.43కోట్లు రైతుల ఖాతాల్లో రైతు బంధు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే పడ్డాయి. అప్పుడు మొత్తం 1.41 లక్షల మందికి 86,531 ఎకరాలకు సంబంధించి రైతు బంధు ఇచ్చింది. ఇప్పుడు ఈ పది రోజుల్లో 1.14 లక్షల మందికి 52,500 ఎకరాలకు మాత్రమే పడ్డాయి. దాంతో గత యాసంగిలో బీఆర్ఎస్ ప్రభుత్వం జమ చేసిన రైతు బంధు కంటే ఈ సారి చాలా ఆలస్యంగా రైతుల ఖాతాల్లో జమ అవుతుండటంతో తమకు ఎప్పుడు వస్తాయోనని పెద్ద రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు జమయాసంగి సీజన్‌కు సంబంధించి రైతు బంధు డబ్బును ప్రభుత్వం ఈ నెల 10నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నది. జిల్లాలో 5,42,106 మంది రైతులకు పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,14,542 మంది ఖాతాల్లో రూ.26,94,65,516 జమ అయ్యాయి. మిగిలిన రైతులకు కూడా వేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. గతంలో వేసిన విధంగానే ఈ సారి కూడా ఎకరానికి ఐదు వేల రూపాయల చొప్పున జమ అవుతున్నాయి.

### రైతు బంధు కోసం ఎదురుచూస్తున్న

నేను ఐదెకరాల్లో పొలం పెట్టా. విత్తనాల కోసం కావాల్సిన డబ్బులు బయట తీసుకొచ్చినప్పటికీ ఇంకా నాటు వేసిన కూలోల్లకు ఇవ్వలేదు. దాంతోపాటు ఎరువులకు కూడా డబ్బులు కావాలి. రైతు బంధు వస్తదంటే దాని కోసమే ఎదురు చూస్తున్న. ఎప్పుడు సెల్లుకు మెసేజీ వస్తదేమోనని చూస్తున్న. డబ్బులు పడగానే ఎరువులు తీసుకొని రావాలి.

# గిరి వికాసం

గిరిజనులను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. చెంచులు, ఎస్టీల బీడు భూములను సాగుకు యోగ్యంగా మార్చేందుకు వాటిలో ఉచితంగానే బోర్లు తవ్వించి మోటరుతోపాటు పైపులు, విద్యుత్తు సరఫరాను కల్పించాలనే ఉద్దేశంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఐదు ఎకరాలకుపైగా భూములున్న గిరిజనులను మాత్రమే ఈ పథకానికి అర్హులుగా ఎంపిక చేసింది. అయితే ఈ పథకంలో భాగంగా జిల్లాకు ప్రభుత్వం రూ.2.88 కోట్లు విడుదల చేయగా.. ఇప్పటివరకు రూ.2.51 కోట్లను అధికారులు గిరిజన భూముల అభివృద్ధి కోసం ఖర్చు చేశారు.జిల్లావ్యాప్తంగా 228 బ్లాక్‌లను గుర్తించి 1,474 ఎకరాలను గిరి వికాసం పథకం అమలుకోసం ప్రతిపాదనలు పంపగా.. 180 బ్లాక్‌ల్లోని 1,200 ఎకరాలకు మాత్రమే సర్వే ప్రక్రియ పూర్తైంది. ఇప్పటివరకు 107 బ్లాక్‌ల్లోని 747 ఎకరాలకు సంబంధించి 326 మంది గిరిజన రైతుల భూముల్లో బోర్లు వేయించి.. మోటర్లు బిగించి, విద్యుత్తు సరఫరా కల్పించి అధికారులు సాగుకు యోగ్యంగా మార్చారు. కాగా జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌ల్లోని గిరిజనుల భూములను సాగులోకి తెచ్చేందుకు వారు చర్యలను ముమ్మరం చేశారు. మరోవైపు జిల్లావ్యాప్తంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు 1,20,652 మంది ఉన్నారు. ఈ పథకంలో రూపాయీ ఖర్చు లేకుండానే బీడు భూములు సాగులోకి వస్తుండడంతో గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన తెగలకు చెందిన ఎస్టీ, చెంచులను ఆర్థికం గా బలోపేతం చేయడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు చర్యలు చేపట్టారు. ఇప్ప టికే గిరిజనుల సంక్షేమానికి ఎన్నో రకాల ప్రభు త్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. వారి భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు గత ప్ర భుత్వం గిరిజనుల బీడు భూముల్లో బోర్లు త వ్వించి బోరు మోటరుతోపాటు విద్యుత్తు లైన్ వే సి వాటిని సాగుకు యోగ్యంగా మార్చాలనే ఉద్దే శంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొ చ్చింది.బోరు తవ్వించడంతోపాటు బోరు మోట రు, పైపులు, విద్యుత్తు లైన్ తదితరాలన్నీ గిరిజన రైతులకు ఉచితంగానే కల్పిస్తున్నారు. అయితే ఐదెకరాలకు పైగా భూములున్న గిరిజనులను మాత్రమే సీఎం గిరి వికాసం పథకానికి అర్హులు గా ఎంపిక చేశారు. ఇప్పటికే జిల్లాలోని ఎంపీడీ వోలు సంబంధిత మండలాల్లో ఐదెకరాలకు పైగా భూమి ఉన్న అర్హులైన గిరిజనులకు సం బంధించి 228 బ్లాక్‌లకు చెందిన 1.474 ఎకరా లను గిరివికాస్ పథకానికి జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికా రులు సర్వే నిర్వహించిన అనంతరం 326 మం ది రైతులను ఎంపిక చేశారు. ఐదెకరాలకుపైగా భూమి ఉన్న అర్హులైన గిరిజనులకు సంబంధించి గిరిజన రైతుల భూముల్లో బోర్లు తవ్వించి మిగ తా వసతులను కల్పిస్తున్నారు. అలాగే జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌లోని గిరిజనుల భూములకు నీరందించి సాగులోకి తీసుకొచ్చేందుకు చర్యలు ముమ్మరం చేశారు.

# తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి.. వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టి అధికంగా లాభాలు గడించే విధంగా కృషిచేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు.రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వరిసాగులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

### ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి : శ్రవణ్‌కుమార్, ఏఈవో

వెదజల్లటం ా చాలా తేలికైనా పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

# అంటుకట్టు సాంకేతికతతో.. కూరగాయల అధిక దిగుబడి

హైదరాబాద్:

అంటుకట్టు సాంకేతికతతో కూరగాయల అధిక దిగుబడి సాధించవచ్చని ఇక్రిశాట్ శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. అధిక దిగుబడినిచ్చే వంగడాన్ని సహజమైన వెంటిలేటెడ్ పాలీహౌస్ (ఎన్‌వీపీహెచ్) సాగుతో అంటుకట్టడం వల్ల ఉత్పాదకత పెరుగడంతోపాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని నిరూపితమైంది. ఫ్రాంటియర్స్ ఇన్ అగ్రోనమీలో ఈ పరిశోధన కథనాన్ని ప్రచురించారు. పాలీహౌస్ వాతావరణ పరిస్థితులలో పెరిగిన అంటుకట్టిన టమోటా మొక్కలపై (సోలనమ్ టోర్వమ్ రూట్‌స్టాక్‌పై సియోన్) దృష్టి సారించారు. బహిరంగ క్షేత్రాల్లో అంటుకట్టని మొక్కలతో వాటిని పోల్చారు. దీంతో ఎన్‌వీపీహెచ్ పద్ధతితో అంటుకట్టిన టమోటాలు 63.8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చింది. అలాగే 3 నుంచి 5 వరకు అదనపు పంటలు ఇచ్చింది.కాగా, వంకాయ, మిరపకాయ, దోసకాయ, పుచ్చకాయలు వంటి ఇతర కూరగాయలు, పండ్ల మొక్కలపై కూడా ఈ సాంకేతికతో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలతో కలిసి రైతులకు శిక్షణ ఇస్తున్నారు.

అధిక దిగుబడులతో రైతుల జీవితాలు మారడంతోపాటు పోషకాహారం, జీవనోపాధి, ఆహార స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుందని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.కూరగాయల అంటుకట్టు పద్ధతి చిన్న రైతులకు గేమ్ ఛేంజర్ అని ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (రీసెర్చ్, ఇన్నోవేషన్) డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్ తెలిపారు. ఈ విధానం ద్వారా దిగుబడితోపాటు లాభాలను పెంచడమే కాకుండా, వ్యవస్థ స్థితిస్థాపకతకు ఉపయోగపడుతుందని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు.వాతావరణ వైవిధ్యాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలలోనూ కూరగాయల పెంపకంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అంటుకట్టు పద్ధతి ఎలా సహాయపడుతుందో తమ అధ్యయనం స్పష్టం చేసిందని ఇక్రిశాట్ రెసిలెంట్ ఫార్మ్ అండ్ ఫుడ్ సిస్టమ్స్, తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ రమేష్ సింగ్ తెలిపారు.ప్రారంభంలో టమోటాలపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి చేసిన అంటుకట్టు పద్ధతిని వంకాయ, మిరప, దోసకాయ, పొట్లకాయ, పుచ్చకాయలతో సహా విస్తృత శ్రేణి కూరగాయల పంటలకు అన్వయించవచ్చని ఈ వినూత్న పరిశోధనకు కారణమైన ఇక్రిశాట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రోహన్ ఖోపడే వివరించారు.మరోవైపు విభిన్న వ్యవసాయ వ్యవస్థలలో ఉత్పాదకతను పెంచే సామర్థ్యాన్ని ఈ సాంకేతికత అన్వయిస్తుందని ఇక్రిశాట్ వ్యవసాయ రంగంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గజనన్ సావర్గాంకర్ తెలిపారు. ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ రైతులకు గణనీయమైన ప్రయోజనాలు అందించిందని, కూరగాయల ఉత్పాదకత 30 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగిందని వివరించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# సూర్య 47 కోసం స్టార్ కపుల్.. ఆవేశం డైరెక్టర్ ప్లాన్ అదిరిందంతే..!

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య. ఇప్పటికే ఆర్జే బాలాజీ డైరెక్షన్‌లో నటిస్తున్న కరుప్పు సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు సూర్య 47 ప్రాజెక్ట్ కూడా ట్రాక్‌పైనే ఉంది. జీతూ మాధవన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. మలయాళంలో యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ ఆవేశం చిత్రాన్ని డైరెక్ట్ చేసిన జీతూ మాధవన్ నుంచి వస్తున్న సినిమా కావడంతో మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇదిలా ఉంటే ఈ మూవీలో స్టార్ కపుల్ సందడి చేయబోతున్నారన్న అప్‌డేట్ ఒకటి వైరల్ అవుతోంది. ఇంతకీ వారెవరెనే కదా మీ డౌటు. మలయాళ స్టార్ కపుల్ ఫహద్ ఫాసిల్, నజ్రియా నజీమ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారట. తాజా టాక్ ప్రకారం ఫహద్ ఫాసిల్ ఇందులో విలన్‌గా కనిపించనుండగా.. నజ్రియా నజీమ్ కీ రోల్‌లో నటిస్తున్నట్టు ఓ వార్త ఇప్పుడు సినిమాపై అంచనాల పెంచేస్తుంది. ఈ చిత్రంలో సూర్య పవర్ ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడని తెలిసిందే. సూర్య కొత్తగా లాంచ్ చేసిన ప్రొడక్షన్ హౌస్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించనుండగా.. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఫహద్ ఫాసిల్ హీరోగా జీతూ మాధవన్ తెరకెక్కించిన ఆవేశం బాక్సాఫీస్ వద్ద రికార్డుల వర్షం కురిపించింది. మరి జీతూ మాధవన్ సూర్యతో సిల్వర్ స్క్రీన్‌పై ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ కోసం రాశీఖన్నా షాకింగ్ డెసిషన్..!



పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టగా.. వీటిలో ఒకటి ఉస్తాద్ భగత్ సింగ్ మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి హరీష్ శంకర్ దర్శకత్వంలో వహిస్తున్నాడు. తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో ఒకరు రాశీఖన్నా. తెలుగు, తమిళ భాషల్లో లీడింగ్ యాక్టర్లతో కలిసి నటిస్తూ ఎప్పటికప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంది. ఈ బ్యూటీ ఇటీవలే తెలుసు కదా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. రాశీఖన్నా తొలిసారి ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో పవన్ కల్యాణ్‌తో కలిసి నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రమోషన్స్‌లో ఈ మూవీ గురించి మాట్లాడింది. ఈ మూవీ గురించి ఆసక్తికర విషయం చెప్పి సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. తన కెరీర్‌లో మొదటిసారి స్క్రిప్ట్ వినకుండా ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాకు సంతకం చేశానంది.

# డ్యూడ్' అంచనాలను నిజం చేసింది

'నా గత చిత్రాలు లవ్‌టుడే, డ్రాగన్ చిత్రాలను తెలుగు ప్రేక్షకులు అద్భుతంగా ఆదరించారు. ఇప్పుడు 'డ్యూడ్' సినిమాకు అంతకుమించిన స్పందన లభిస్తున్నది. 'డ్రాగన్' కంటే ఈ సినిమానే తొలి రోజు ఎక్కువ వసూళ్లు చేసిందని నిర్మాతలు చెప్పడం ఆనందంగా ఉంది' అన్నారు ప్రదీప్ రంగనాథన్. ఆయన హీరోగా కీర్తిశ్వరన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన 'డ్యూడ్' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. శనివారం డ్యూడ్ దివాళి బ్లాస్ట్ పేరుతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ మాట్లాడుతూ.. దీపావళికి బిగ్ విన్నర్ ఇదని, తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా 22 కోట్లు వసూలు చేసి తమ అంచనాలను నిజం చేసిందన్నారు. 'జెన్ జీ కాన్సెప్ట్‌కు ఫ్యామిలీ ఎమోషన్స్‌ను కలబోసి దర్శకుడు అద్భుతమైన కథ రాసుకున్నాడు. ప్రతీ సీన్‌ను ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. హీరో ప్రదీప్ రంగనాథన్ క్యారక్టరైజేషన్ అందరికి కనెక్ట్ అవుతున్నది తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ అన్ని రాష్ట్రాల్లో సినిమా సూపర్‌హిట్' అని నిర్మాతలు తెలిపారు. ఈ సినిమాకు లాంగ్న్ ఉండబోతున్నదని, రాబోవు రోజుల్లో వసూళ్లు మరింతగా పెరుగుతాయని మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.





# అందుకే బోల్డ్ క్యారెక్టర్లు ఇవ్వలేదేమో?



నిజాన్ని నిర్భయంగా మాట్లాడేయడం సమంత ప్రత్యేకత. రీసెంట్‌గా ఓ ఇంటర్నేషనల్ ఛానల్ నిర్వహించిన వరల్డ్ సమ్మిట్‌లో పాల్గొన్న సామ్.. తన లైఫ్‌లో జరిగిన చాలా విషయాల గురించి ప్రస్తావించింది. 'నా లైఫ్‌లో జరిగిన ప్రతి విషయంపై తీర్పులివ్వని వాళ్లు లేరంటే అతిశయోక్తికాదు. 'నువ్వు అలా ఉండబట్టే.. నీకు ఇలా జరిగింది' అంటూ.. స్టేట్మెంట్లు ఇచ్చినవారే అంతా. నిజానికి నా జీవితంలో జరిగిన విషయాలపై నా దగ్గర కూడా సమాధానం లేదు. కానీ వాటి గురించి పదే పదే మాట్లాడాల్సివస్తుంది. నేనేం పర్‌ఫెక్ట్ కాదు. నేనూ తప్పులు చేశాను. ఎదురు దెబ్బలూ తిన్నాను. కానీ ఇప్పుడు మాత్రం బెటర్ అయ్యాను.' అంటూ చెప్పుకొచ్చారు సమంత. ఇంకా చెబుతూ 'నేను సెక్సీగా ఉంటానని నాకే ఎప్పుడూ అనిపించలేదు. బహుశా అందుకే అనుకుంట.. నా దర్శకులు కూడా నాకు బోల్డ్ క్యారెక్టర్లు ఇవ్వలేదు. 'పుష్ప2' ఐటమ్ సాంగ్ రూపంలో నాకు అలాంటి అవకాశం ఒకటి వచ్చింది. అందుకే ఛాలెంజ్‌గా తీసుకొని ఆ పాట చేశా. ఎవరూ ఊహించని విధంగా నేషనల్ లెవల్లో ఆ పాటకు గుర్తింపు వచ్చింది.' అంటూ గుర్తు చేసుకున్నారు సమంత.



# బిగ్ అప్‌డేట్ ఆరోజేనా?


సినిమా రిలీజ్ డేట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూడ్డం పరిపాటే. కానీ సినిమా అప్‌డేట్ కోసం కూడా ఆడియన్స్ ఇంతలా ఎదురు చూడ్డం బహుశా '%ూావీదీ% 29'కే జరుగుతున్నది. మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో దుర్గా ఆర్ట్స్ పతాకంపై ఎస్.గోపాల్‌రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగానే కాదు, ప్రపంచవ్యాప్తంగా అంచనాలున్నాయి. అందుకు తగ్గట్టే ప్రమోషన్స్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు దర్శకుడు రాజమౌళి. హాలీవుడ్ నటీనటుల్ని ఇందులో నటింపజేయడమే కాక, హాలీవుడ్ చిత్ర నిర్మాణ సంస్థలతో టైఅప్ అయి, గ్లోబల్ స్థాయిలో సినిమాపై అంచనాలు పెంచే పనిలో ఉన్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన బిగ్ అప్‌డేట్‌ని నవంబర్‌లో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం నవంబర్ 16న ఈ అప్‌డేట్‌ని విడుదల చేసేందుకు రాజమౌళి ప్లాన్ చేస్తున్నారట. ఆ రోజున ఫస్ట్ గ్లింప్స్‌తోపాటు టైటిల్ అనౌన్స్‌మెంట్ కూడా ఉంటుందనీ, '%ూావీదీ%29' బిగ్ అప్‌డేట్ అదేనని ఫిల్మ్ వర్గాల టాక్. దేశం మొత్తం షేక్ అయ్యేలా ఈ అప్‌డేట్ ఉంటుందని తెలుస్తున్నది.

# డివిలియర్స్ టాప్ 5 లిస్ట్‌లో విరాట్‌కు నో ప్లేస్

సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్- టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రికెట్?లో బెస్ట్? ఫ్రెండ్స్. ఈ ఇద్దరూ అనేక సంవత్సరాలు ఐపీఎల్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి కలిసే ఆడారు. వ్యక్తిగతంగానూ ఏబీడీ- విరాట్?కు మంచి అనుబంధం ఉంది. బహిరంగంగా ఏబీడి ఇప్పటికే అనేకసార్లు విరాట్ ప్రపంచంలో అత్యుత్తమ క్రికెటర్ అని




కొనియాడాడు. కానీ తాజాగా తన టాప్ 5 బెస్ట్ క్రికెటర్ల లిస్ట్?లో మాత్రం విరాట్?కు స్థానం కల్పించలేదు. తాను చూసిన అత్యుత్తమ క్రికెటర్లలో విరాట్ పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం. మరి ఏబీడి చెప్పిన బెస్ట్ క్రికెటర్లు ఎవరంటే? ఏబీ డివిలియర్స్ అంతర్జాతీయ క్రికెట్?లో 14ఏళ్లపాటు ఆడాడు. తన కెరీర్?లో అనేకమంది లెజెండ్స్?తో కలిసి ఆడాడు. అయితే ఏబీడి రీసెంట్?గా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో తన టాప్- 5 క్రికెటర్ల గురించి చెప్పాడు. ఈ జాబితాలో సౌతాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కలీస్, ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ ఆండ్రూ ఫ్లింటాఫ్, ఆసీస్ స్టార్ షేన్ వార్న్, క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్, మహ్మద్ ఆసిఫ్ పేర్లు చెప్పారు.అయితే విరాట్ కోహ్లీ పేరు లేకుండా డివిలియర్స్ తన టాప్- 5 ప్లేయర్ల లిస్ట్ చెప్పేశాడు. ఈ లిస్ట్?లో విరాట్ కోహ్లీకి అతడు స్థానం కల్పించని విషయాన్ని మర్చిపోయాడు. ఈ విషయాన్ని తర్వాత ఆదిల్ రషీద్ గుర్తు చేయడంతో ఏబీ డివిలియర్స్ సారీ చెప్పాడు 'జాక్వెస్ కలీస్, ఆండ్రూ ఫ్లింటాఫ్, మహ్మద్ ఆసిఫ్, షేర్ వార్న్, సచిన్ తెందూల్కర్. ముఖ్యంగా తెందూల్కర్ బ్యాటింగ్ చూడ్డానికి చాలా ఆద్భుతంగా ఉంటుంది. జాక్వెస్ కలీస్ బెస్ట్ ఆల్‌రౌండర్. మహ్మద్ ఆసీఫ్ మంచి పేసర్. అలాగే షేన్‌వార్న్ బౌలింగ్ ఆడటాన్ని నేను బాగా ఆస్వాదిస్తాను. అతడి బౌలింగ్‌లో నేను ఎప్పుడు కూడా ఇబ్బంది పడలేదు. ఆండ్రూ ఫ్లింటాఫ్ గొప్ప ఆటగాడు. అతడు ఎడ్జ్‌బాస్టన్‌లో కలీస్‌కు వేసిన యార్కర్ గ్రేట్. అది నేను చూసిన బంతుల్లో దీ బెస్ట్" అని డివిలియర్స్ అన్నాడు.ఇటీవల ముగిసిన 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్?లో డివిలియర్స్, సౌతాఫ్రికా విజేతగా నిలవడంలో కీలకంగా వ్యవహరించాడు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో ఫైనల్‌లో ఏకంగా సెంచరీతో రఫ్పాడించాడు. కేవలం 60 బంతుల్లోనే 120 పరుగులు చేశాడు. ఈ టోర్నీలోనే డివిలియర్స్? మూడో సెంచరీ కావడం గమనార్హం. ఫైనల్?లో 196 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా 16.5 ఓవర్లలో 9 వికెట్లు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ ఈవెంట్‌లో డివిలియర్స్ అత్యధిక పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు.




# 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన బాక్సింగ్ మ్యాచ్

## 110 రౌండ్ల పాటు కొనసాగిన అతిపెద్ద ఫైట్

క్రీడా ప్రపంచంలోనే ఎప్పటికీ చెరిగిపోని రికార్డులు కొన్ని ఉంటాయి. అందులో 1893లో న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన బాక్సింగ్ మ్యాచ్ మొదటిస్థానంలో ఉంటుంది. న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన ఆ పోరు బాక్సింగ్ హిస్టరీలో అతిపెద్ద మ్యాచ్?గా నిలిచిపోయింది. బాక్సింగ్ రింగ్?లో రెండు లేదా కష్టం మీద మూడు గంటలు బాక్సర్లు ఫైట్ చేస్తారు. కానీ న్యూ ఆర్లియన్స్ మ్యాచ్? మాత్రం ఏకధాటిగా 110 రౌండ్ల పాటు సాగింది. దాదాపు 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌ను ప్రేక్షకులు చాలా ఉత్కంఠతో అలానే చూడసాగారు. ఈ మ్యాచ్?లో బాక్సింగ్? రింగ్‌లో తలపడ్డది అమెరికాకు చెందిన ఆండీ బోవెన్, చికాగోకు చెందిన జాక్ బర్క్. బోవెన్ అప్పట్లో వరల్డ్ లైట్‌వెయిట్ ఛాంపియన్. అతని శరీర నిర్మాణం చిన్నదే అయినా, తెగింపు, స్టామినా అతని పెద్ద ఆయుధాలు. మరోవైపు బర్క్ ఫాస్ట్ మువ్‌మెంట్స్‌తో ప్రత్యర్థులను అటకెక్కించే స్టైల్ కలిగిన బాక్సర్. మొదట బోవెన్‌కు వేరొక బాక్సర్‌తో పోటీ ఖరారైంది. కానీ ఆ బాక్సర్ తప్పుకోవడంతో బర్క్ రింగ్‌లోకి దిగాడు.ఈ గేమ్?లో వీరిద్దరు ప్రత్యర్థులుగా మారారు.1893 ఏప్రిల్ 6న న్యూ ఆర్లియన్స్‌లో ఈ మ్యాచ్ జరిగింది. ప్రారంభంలో ఇరువురూ దూకుడుగా పోరాడారు. కానీ ఒక్కో రౌండ్ గడుస్తుండగా అలసట మొదలైంది. అయినప్పటికీ ఆ జోష్?లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఆపలేదు. ఒకొకటిగా రౌండ్స్? పెంచుకుంటూ చివరికి 110 రౌండ్ల వరకు పోరు హెూరాహెూరీగా సాగింది. అంత సేపు పోరాడిన తర్వాత ఇద్దరికీ నిలబడే శక్తి లేకపోవడంతో, కుర్చీలో కూర్చున్నారు. అదే స్థితిలో మ్యాచ్ ముగిసింది. మొదట నో-కాంటెస్ట్‌గా ప్రకటించగా, తర్వాత ఈ గేమ్ డ్రా గా రికార్డు అయ్యింది. ఈ పోరులో బర్క్ రెండు చేతుల్లో ఎముకలన్నీ విరిగిపోయేంతగా ఆడి గాయపడ్డాడు. ఆరు వారాలపాటు పూర్తిగా బెడ్? రెస్ట్? తీసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆ తరువాత కూడా తన బాక్సింగ్ కెరీర్?ను కొనసాగించాడు. మరోవైపు బోవెన్ మాత్రం తన కెరీర్‌ను కొనసాగించిన నాలుగేళ్లకే కొన్ని కారణాల వల్ల ప్రాణాలు కోల్పోయాడు. 1897లో జార్జ్ లావిగ్నేతో పోటీలో ఒక దెబ్బకు పడిపోయిన బోవెన్ మళ్లీ లేచి నిలబడలేక పోయాడు.జాక్ బర్క్ 1869 జనవరి 1లో చికాగోలో జన్మించాడు. మొత్తం 12 పోటీల్లో 5 విజయాలు సాధించాడు. 1913లో 44 ఏళ్ల వయసులో కన్నుమూశాడు. ఆండీ బోవెన్ - 1867 మే 3న జన్మించిన బోవెన్, 1887లో బాక్సింగ్ రంగంలోకి వచ్చాడు. తొలి 14 పోటీల్లో ఓటమి చూడలేదు. 1890లో వరల్డ్ టైటిల్ గెలుచుకున్నాడు. కానీ 1897లో జరిగిన పోటీలో ప్రాణాలు కోల్పోయాడు.ఇప్పటి బాక్సింగ్‌లో 12 రౌండ్లు అంటేనే చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఆ కాలంలో 110 రౌండ్ల వరకు పోరాడటం నిజంగా అద్భుతం. ఈ మ్యాచ్ ఇప్పటికీ బాక్సింగ్ చరిత్రలో లాంగెస్ట్ బాక్సింగ్ రికార్డ్?గా రికార్డు బుక్‌లో నిలిచిపోయింది.

# భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయం

ఐసీసీ మేజర్ టోర్నీల్లో ఒకటైన ఆసియా కప్ ఈ సెప్టెంబర్ 9న ప్రారంభం అవుతుంది. మొదటి మ్యాచ్ ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ మధ్య జరుగుతుంది. టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న షెడ్యూల్ చేశారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తమ తొలి మ్యాచ్‌లో పటిష్ట భారత జట్టును ఢీకొట్టనుంది. గ్రూప్ ఎలో భారత జట్టుతో పాటు పాకిస్తాన్, ఒమన్, యుఎఈ ఉన్నాయి. ఈసారి 8 జట్లు ఉండటంతో ఆసియా కప్ లో మ్యాచ్‌ల సంఖ్య పెరిగింది. అయితే పాక్ నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయమని భావించడానికి 3 కారణాలు ఉన్నాయి. 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్ అయ్యాడు. గంభీర్ కోచ్‌గా వన్డేలు, టెస్టులు ఎలాగులున్నా టీ20ల్లో మాత్రం టీమిండియా రఫాండించేస్తుంది. ప్రత్యర్థి ఎవరు అని చూడకుండా వరుస విజయాలు అందుకుంది. ఒక యువ టీ20 జట్టును గంభీర్ తయారు చేస్తున్నాడు. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. టీ20 ప్రపంచ కప్ తర్వాత, భారత క్రికెట్ జట్టు వరుసగా 5 టీ20 సిరీస్‌లను సాధించింది. 2024లో జింబాబ్వే పర్యటన నుంచి ఇప్పటివరకు భారత్ కేవలం 3 మ్యాచ్‌లలో మాత్రమే ఓడిపోయింది. ఈ రికార్డులే ఏడాది నుంచి పొట్టి ఫార్మాట్లో భారత్‌కు తిరుగులేదని నిరూపిస్తున్నాయి.టీ20 ర్యాంకింగ్‌లో భారత్ ప్రస్తుతం నంబర్-1 స్థానంలో ఉంది. గత ఏడాది టీ20 ప్రపంచ కప్ గెలిచింది. మరోవైపు ఆసియా కప్ డిఫెండింగ్ ఛాంపియన్ భారత్. జట్టులో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఉన్నాడు. టీ20లలో ఆసియా కప్ నంబర్-1 బౌలర్ అతడు. అదే సమయంలో, బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ టీ20 బ్యాటర్య ర్యాంకింగ్స్ లో తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. హార్దిక్ పాండ్యా ప్రపంచ నంబర్ వన్ టీ20 ఆల్ రౌండర్. జట్టులో సగానికి పైగా టీ20 స్పెషలిస్టులు, వరల్డ్ లో టాప్ 5 ర్యాంకుల్లో




ఉన్న ఆటగాళ్లు ఉంటే భారత్ ఆసియా కప్ గెలిచే అవకాశాలు చాలా ఎక్కువ.శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి టాప్ ఆటగాళ్లను ఎంపిక చేయకపోయినా ప్రపంచంలోని టాప్ ప్లేయింగ్ 11 భారత్ వద్ద ఉంది. శుభ్‌మన్ గిల్ ఏడాది తరువాత జట్టులోకి వచ్చాడు. గిల్, అభిషేక్ శర్మ రైట్ లెఫ్ట్ కాంబినేషన్ ఓపెనింగ్ చేస్తే, ఆ తర్వాత తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వంటి హిట్టర్స్ ఉన్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ లాంటి ఆల్ రౌండర్లు ఉన్నారు. బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా కీలకం కానున్నాడు. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా వంటి టాలెంటెడ్ ప్లేయర్లు ఉన్నారు. వారితో పాటు స్పిన్ విభాగంలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఉన్నారు. ఈ ఇద్దరూ ఏ క్షణంలోనైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలరు. ఈ ఆటగాళ్లతో బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్ తయారు చేయవచ్చు. ఆసియా కప్ లాంటి టోర్నీలో భారత్ ఎప్పటికీ టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుంది.

# ఫిట్‌నెస్ టెస్టు పాసైన రోహిత్ శర్మ

టీమ్ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ, టెస్టు సారథి శుభ్?మన్ గిల్ ఫిట్?నెస్ టెస్టు క్లియర్ చేశారు. %దీజజ×% బెంగళూరు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?లో తాజాగా నిర్వహించిన ప్రీ-సీజన్ ఫిట్?నెస్ టెస్టులో రోహిత్, గిల్ పాసయ్యారు. ఈ ఇద్దరితోపాటు యశస్వీ జైస్వాల్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్ కూడా ఫిట్ నెస్? టెస్టులో పాసైనట్లు తెలుస్తోంది. ఈ ఫిట్?నెస్ టెస్టింగ్?లో యోయో టెస్టుతోపాటు %ణశూ% స్కాన్ ఫిట్?నెస్ కూడా పాసయ్యారు. యోయో ఫిట్?నెస్ కోసం కాగా, %ణశూ% స్కాన్ ఎముకల బలాన్ని పరీక్షిస్తుంది. యోయో సమయంలోనే ఈ పరీక్ష కూడా కంప్లీట్ అయ్యింది.దీంతో ఈ ప్లేయర్లకు 2025 ఆసియా కప్ టోర్నమెంట్?కు లైన్ క్లియర్ అయ్యింది. రోహిత్, శార్దుల్




ఠాకూర్ మినహా, మిగిలిన ఆటగాళ్లు త్వరలోనే ఆసియా కప్ కోసం దుబాయ్?కు ప్రయాణం కానున్నారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 09న ప్రారంభం కానుంది. ఇక రోహిత్ టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన కారణంగా అతడు మరికొద్ది రోజులు సెంటర్ ఫర్ ఎక్సలెన్స్?లోనే ఉండనున్నాడు. అయితే, జ్వరం కారణంగా శుభ్?మన్ గిల్ ఇటీవల దులీప్ ట్రోఫీ నుంచి వైదొలిగాడు. జ్వరం కారణంగా టోర్నీ ప్రారంభానికి ముందే దూరమయ్యాడు. దీంతో గిల్?కు ఫిట్?నెస్ పరీక్ష క్లియర్ చేయడం కీలకం అయ్యింది. ఈ క్రమంలోనే తాజాగా ఫిట్?నెస్ నిరూపించుకున్నాడు. ఈ టెస్టు క్లియర్ అవ్వడంతో గిల్ ఆసియా కప్?లో ఆడనున్నాడు. ఈ టోర్నీలో గిల్ వైస్ కెప్టెన్ హెూదాలో బరిలోకి దిగనున్నాడు. ఇక జైస్వాల్, వాషింగ్టన్ సుందర్ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నీలో స్టాండ్ బై ఆటగాళ్ల జాబితాలో ఉన్నారు. వీళ్లు దుబాయ్?కు వెళ్లనున్నారు. ఇక దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్‌తో సెప్టెంబర్ 4న జరగనున్న సెమీఫైనల్లో ఠాకూర్ వెస్ట్ జోన్‌కు నాయకత్వం వహించనున్నాడ్ను.మరోవైపు రోహిత్




శర్మ ఇప్పటికే టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పడంతో వన్డేల్లోనే ఆడనున్నాడు. ఈ క్రమంలో భారత్ అక్టోబర్ లో ఆసీస్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్?లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో టీమ్ఇండియా మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్?లో రోహిత్ శర్మ బరిలోకి దిగే అవకాశం ఉంది. ఆసియా కప్‌లో పాల్గొనే భారత జట్టు : సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రానా, రింకూ సింగ్

# ఐటీడీఏ కు మరో బెస్ట్ అవార్డు

## ప్రధానం చేసిన భారత రాష్ట్రపతి

**అక్షర కలం/ భద్రాచలం**




భద్రాచలం ఐటిడిఏ మరో బెస్ట్ అవార్డుకు ఎంపికైంది. భారత రాష్ట్రపతి అవార్డున ప్రధానం చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఐటీడీఏ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలను విజన్ రెండువేల ముప్పై నాటికి అభివృద్ధిలోకి తీసుకురావడానికి ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ అభియాన్, ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో గ్రామాల అభివృద్ధికి అధికారులు చూపిన ప్రతిభకు న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్లో ఈ నెల పదిహేడున భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, భద్రాచలం ఐటీడీఏ కార్యాలయానికి బెస్ట్ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ పరిధిలోని మారుమూల పొందొమ్మిది మండలాలలోని నూట ముప్పై గ్రామాలలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఇందులో ముఖ్యంగా ఐదు శాఖలు (గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన విద్యాశాఖ, వైద్యశాఖ, రూరల్ డెవలప్మెంట్, అంగనవాడి) శాఖలను సమన్వయం చేస్తూ ప్రతి గ్రామంలో ఆది కర్మయోగి అభియాన్ పథకం అమలు చేయడానికి, ఐదు శాఖల అధికారులకు స్టేట్ లెవెల్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారి ద్వారా జిల్లా మాస్టర్ శిక్షకులకు శిక్షణ అందించడం జరిగిందని, వీరి ద్వారా మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులకు శిక్షణ అందించి విజన్ రోండువేల ముప్పై నాటికి నూట ముప్పై గ్రామపంచాయతీలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి అన్ని శాఖలను సమన్వయం చేయడం జరిగిందని పిఓ తెలిపారు. గ్రామములో సాతి సహాయోగులను నియమించి వారి ద్వారా గ్రామంలో పర్యటించి గ్రామంలోని సమస్యలు తెలుసుకుని ప్రతి గ్రామములో నెలకొన్న సమస్యలు వారికి కావలసిన మౌలిక వసతులు అరవై ఐదు అంశాలలో పదమూడు వందల నలబై ఒక్క కోట్లు ప్రతిపాదనలను తయారుచేసి పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరిగిందని అన్నారు. నూట ముప్పై గిరిజన గ్రామాలలో ఆదిసేవా కేంద్రాలు ప్రారంభించి గ్రామంలో ఇంటింటికి తిరిగి గ్రామంలో నెలకొన్న సమస్యలు మరియు మౌలిక వసతులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించడానికి ఐటీడీఏ తరఫున సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, మరియు ఇతర ప్రత్యేక అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి, అలాగే ఎంపీడీవోలు, గ్రామ సెక్రటరీలు మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో గిరిజన సంక్షేమ సాధికారత మరియు సమ్మేళిత అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ప్రదర్శించబడిన అంకితభావం, నిబద్ధత, ఎంతో ప్రశంసనీయమని, ఆది ఖర్మయోగి అభియాన్ పథకం అమలు కోసం అత్యుత్తమ పనితీరు, ఆదర్శప్రాయమైన సహకారాన్ని ఉత్తమంగా ప్రదర్శించినందున భద్రాచలం ఐటీడీఏను గుర్తించి అత్యుత్తమ పనితీరు అవార్డును ప్రకటించడం జరిగిందని, సంబంధిత అధికారులు చాలా బాధ్యతతో విధులు నిర్వహించి ప్రతిపాదనలు తయారుచేసి సకాలంలో పంపినందుకు మన జిల్లాకు మరియు ఐటీడీఏకు ఈ అవార్డు రావడం గర్వకారణమని, ఈ సందర్భంగా ఆది ఖర్మయోగి అభియాన్ కార్యక్రమంలో ఎంతో బాధ్యతతో ప్రతిభ చూపిన ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నట్లు పీవో ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మృతుడి కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత




**వలిగొండ అక్టోబర్ 19 అక్షర:**

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల ఉపేందర్ ఇటీవల మృతి చెందగా అతని కుటుంబాన్ని మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ పరామర్శించి,క్వింటాల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేశబోయిన బాలస్వామి యాదవ్, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కందుల శ్రీను,కందుల శేఖర్, కందుల మహేష్,మమ్మద్ జానీ,బొడ్డుపల్లి గణేష్,కందుల రాములమ్మ,కందుల నర్సమ్మ, కందుల ఆగమ్మ,కందుల హేమలత,కందుల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**వలిగొండ అక్టోబర్ 19 అక్షరకలం:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక, పహిల్వాన్ పురం,టేకుల సోమారం,సంగెం,వర్కట్ పల్లి గోకారం,జాలుకాలువ,నెమలి కాల్వ,లోతు కుంట, నర్సాయిగూడెం,వేములకొండ, దుప్పల్లి,నర్సాపురం, తుర్కపల్లి,వెలువర్తి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం రోజున మార్కెట్ కమిటి చైర్మెన్ భూక్యా బీమా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులకు ధాన్యాన్ని అమ్ముకొని మోసపోకుండా ఐకెపి కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి సరి అయిన లాభాన్ని పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యంకు ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింట కు ఎ గ్రేడ్ కు రూపాయలు 2389/ సాధారణ రకం కు 2369/– పొందాలంటే రైతులు వరి ధాన్యంపై నాణ్యత ప్రమాణాలు పాటించాలని,తాలు లేకుండా ధాన్యాన్ని మార్కెట్ కు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అంజయ్య,మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు తిరుపతమ్మ,కార్యదర్శి సంగీత,సిసిలు బాబు,రవీందర్,అశోక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,మాజీ ఎంపీపీ నూతి రమేష్,గుండు దానయ్య జక్క దామోదర్ రెడ్డి, తుర్కపల్లి సురేందర్,సంజీవ రెడ్డి, పులిపలుపుల రాములు,కీసరీ రాంరెడ్డి,బోడ బాలయ్య,నోముల మల్లేష్,కాసుల కృష్ణ,కందుల తానేష,గంగాపురం దైవ దినం,బాలరాజు,నరేష్, సందీప్,పావని, పద్మ,మల్లమ్మ, ధనలక్ష్మి,నిర్మల,వసుమతి,, ఇందిరా,వైష్ణవి,అనురాధ, రాజేశ్వరి,లింగమ్మ, రాధిక, లావణ్య,జ్యోతిమేరీ,రాణి, మాధవి,జయమ్మ,సునీత, పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పీ వీ శ్రీనివాసరావు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**






ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ( టీఎంహెచ్డీ ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవి శ్రీనివాసరావు ముందుగా అంబేద్కర్ సెంటర్లో ఉన్న , అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి , అవగాహన సదస్సు హజర్కై ఆయన మాట్లాడారు . 2005లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడి చేతిలోని వజ్రాయుధం అని , ప్రతీ పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహనతో ఉపయోగించుకోవాలని కోరారు , సమాచార హక్కు చట్టం పై అన్ని శాఖలలో అవగాహన కల్పిస్తూ , భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన పౌరుల హక్కులను ఉపయోగించుకోవాలని కోరారు . అదేవిధంగా సమాచారం కోసం , సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి పౌరుడికి , పౌర సమాచార అధికారి నిర్ణీత గడువులోగ , సమాచారాన్ని అందజేయాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పియస్ రాష్ట్ర నాయకులు బానోత్ భద్రు నాయక్ , బీసి జెఏసీ జిల్లా నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్ , మహాత్మా జ్యోతిరావు పూలే సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్ళురూ విజయ్ కుమార్ , మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ , అంబేద్కర్ ప్రజాసేవ సంఘం జాతీయ నాయకులు లింగాల రవికుమార్ , దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజ్ , బహుజన ఉద్యమకారుడు గర్జన , ఎంఎంఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ శ్యామల మరియు తెలంగాణ మాదిగ హక్కుల దండోర రాష్ట్ర , జిల్లా , నియోజకవర్గ నాయకులు మరియు సమాచార హక్కు చట్ట సమన్వయ కర్తలు పాల్గొన్నడం జరిగింది . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజాసేవ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవి కుమార్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ బద్రి నాయక్ , బీసీ జేఏసీ నాయకులు పెరుగు వెంకటరమణా యాదవ్ , మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవస్థాపకులు పెళ్లూరు విజయకుమార్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజ్ , డిఎంహెచ్డీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేళ్లచెరువు కృష్ణ బాబు , టిఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు , బహుజన ఉద్యమకారుడు గర్జన ఎంఎంఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ శ్యామల మాదిగ సామాజిక ఉద్యమకారుడు కిన్నెర ప్రవీణ్ టీఎంహెచ్డీ జిల్లా ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న టీఎంహెచ్డీ జిల్లా అధ్యక్షులు దుప్పిల్లి శ్రీను టీఎంహెచ్డీ జిల్లా ఉపాధ్యక్షులు కనక పూడి వీరస్వామి మధిర నియోజకవర్గ బాధ్యులు బొడ్డు వెంకయ్య బాబు పాలేరు నియోజకవర్గ బాధ్యులు కొర్ని వెంకటనారాయణ ఇల్లందు నియోజకవర్గ బాధ్యులు మునగలేటి వీరస్వామి సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి ఆదూరి బాలకృష్ణ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి , దుప్పటి బాబురావు హెచ్డి జిల్లా నాయకులు మంద కుమార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ తంబర్ల వెంకట కర్ణ అంబేద్కర్ నాగరాజు కిన్నెర శ్రీను మెట్టు నవీన్ కుమార్ వెంకన్న కనక రత్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు . తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రైటర్ సింగర్ ఫక్రుద్దీన్ సింగర్ కొమ్మురమ్మ సింగర్ పెద్దపాక విజయ్ రవి తదితరులు పాల్గొన్నారు .

# ముగ్గురు మంత్రులుండి గిరిజన కార్మికుల జీతాలు తగ్గిస్తారా!

### గిరిజన కార్మికుల నోటికాడ బువ్వ గుంటరా?

### మంత్రిని కలవకుండా గిరిజన వర్కర్ల అరెస్టులు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**







ముగ్గురు మంత్రుల నుండి గిరిజన కార్మికుల జీతాలు తగ్గించడం పట్ల 38 రోజులుగా సమ్మె చేస్తున్న గిరిజన హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్లు ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ని కలిసి తమ గోడు వెల్లబోసుకునేందుకు ఖమ్మం చేరుకున్న వందలాది మంది గిరిజన హాస్టల్ వర్కర్లను పోలీసులు దౌర్జన్యపూరితంగా అరెస్టు చేశారు ఖమ్మం ఎన్ఎస్పి క్యాంపు నుంచి మంత్రుల క్యాంపు కార్యాలయాల వరకు ప్రదర్శనంగా వెళ్లేందుకు ప్రయత్నించిన హాస్టల్ వర్కర్లను పోలీసులు అడ్డుకొని అరెస్టులు చేశారు ఈ సందర్భంగా హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జేఏసీ రాష్ట్ర నాయకులు కె.బ్రహ్మాచారి మాట్లాడుతూ జీతాలు తగ్గించి గిరిజన కార్మికుల నోటి కాడ బువ్వను ప్రభుత్వం గుంజుకుంటుందని విమర్శించారు 38 రోజులుగా సమ్మె చేస్తుంటే 20 సార్లు పైగా ఆర్థిక మంత్రికి వింత పత్రాలు



ఇచ్చిన మంత్రి స్పందించకపోవడం బాధ్యత రాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు దళిత వర్గానికి చెందిన మంత్రి అయ్యుండి గిరిజన కార్మికులను అరెస్టులు చేయించడం దుర్మార్గమని పేర్కొన్నారు రాష్ట్రమంతా పాత పద్ధతులు జీతాలు చెల్లించి ఆర్థిక మంత్రి సహాయ ముగ్గురు మంత్రులు ప్రార్థించే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జీతాలు తగ్గించడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు తగ్గించిన జీతాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు డైలీ వేసే వర్కర్లకు టైం స్కేల్ అమలు చేయాలని అప్పటివరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఔట్సోర్సింగ్ వర్కర్లకు జీవో 60 ప్రకారం 15,600 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఉట్నూరు ఎటునాగారం ఐటీడీఏ పరిధిలో 15,600 జీతం అవుట్సోర్సింగ్ వర్కర్లకు చెల్లిస్తుంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రం9200/– ఇచ్చి నోటికాడ బువ్వ గుంజుకోవటం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. రోజుకి 16గంటలు పనిచేస్తున్న కార్మికుల పట్ల వివక్షత ప్రదర్శించటం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. అరెస్టులు చేయటం ద్వారా సమ్మెను ఆపలేరని తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెకు కనసాగుతుందని అన్నారు 300మంది వర్కర్లను అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈకార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జెల్లా ఉపెందర్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవికుమార్ నాయకులు నాగేశ్వరావు,అనంతరాములు , లక్ష్మన్ ,మెహాన్, కౌసల్య,నర్సింహావు, లక్ష్మి, శ్రీను, హీరాలాల్,ముత్తయ్య,మంగమ్మ, తిరుపతమ్మ,వందలాది మంది వర్కర్లు పాల్గొన్నారు

# సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకం

**జర్నలిస్టులను సన్మానించిన మలిదశ ఉద్యమకారుడు సంజయ్ దాస్ గౌడ్**

**చిట్యాల : (అక్టోబర్ 19) అక్షర కలం, ప్రతినిధి**






సమాజ సమస్యలను వెలుగులోకి తేవడంలో, ప్రజల గళాన్ని పాలకులకు వినిపించడంలో, నిజాన్ని నిష్పక్షపాతంగా అందించడంలో పాత్రికేయులు పోషిస్తున్న సేవలను గౌరవిస్తూ తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కునూరు సంజయ్ దాస్ గౌడ్ – సాత్విక దంపతులు కూతురు క్లింకార తో కలిసి పాత్రికేయులను ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికై కలం పట్టిన జర్నలిస్టుల కృషిని గుర్తించి, వారికి మనసారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ప్రజల కోసం కలం పట్టి నిజాన్ని వెలిబుచ్చే పాత్రికేయులు సమాజానికి మార్గదర్శకులు. జర్నలిస్టుల సేవలు గౌరవనీయమైనవి, జర్నలిస్టు వృత్తి బాధ్యతతో కూడిన వృత్తికి. నిజం కోసం ప్రయత్నించిన వారికి మనఃపూర్వక వినమ్రత పాత్రికేయుల ప్రతిభకు గౌరవ వందనం. జర్నలిస్టుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులకు శాలువాలు, స్మృతిచిహ్నాలు మరియు అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాటి మోహన్ రెడ్డి, మూడ వేణు మెండే వెంకన్న యాదవ్, రేగొండ వేణుమాధవ్, మూడ వెంకటాద్రి, చెన్నోజు చంద్ర శేఖర్, గుడ్లపల్లి వెంకన్న, పోకల కరుణాకర్, చికిలం మెట్ల మెహర్ బాబు, చెరుపల్లి శ్రీనివాస్, కూనూరు మధుగౌడ్, అమరోజు వెంకన్న పాల రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

# టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19:**

టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఆదివారం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సొసైటీ సభ్యులు సొసైటీలో బాణా సంచా పేల్చి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కు, జిల్లాలోని జిల్లా స్థాయి అధికారులకు, ఉద్యోగులకు, ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షులు మొండయ్య, సభ్యులు నాగేశ్వరరావు, ప్రసాద్, లక్ష్మి నారాయణ, రాజమౌళి, సంపత్, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.



# చీకటిని తరిమేసే దీపాల పండుగ.. దీపావళి

## ఈ దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలి

## రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**అక్షరకలం నల్గొండ**

ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసినట్టుగానే మనుషుల్లో అజ్ఞానమనే చీకటిని తొలగిస్తూ..జ్ఞాన వెలుగులు నింపే దీపాల పండుగ దీపావళి అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నేడు దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలనీ, ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలతో ప్రతి ఇల్లు సకల శుభాలు, పాడి పంటలు,సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలనీ ఆకాంక్షించారు. పిల్లలు, పెద్దలు పటాకులు కాల్చేటప్పుడు ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటిస్తూ ఈ దీపావళి పండుగ



అత్యంత ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. రాక్షస సంహారంతో చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ పురస్కరించుకుని మరొక్కమారు ప్రజలకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రోడ్డు నియమాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు

## - రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్



**మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్19 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పట్టణ ప్రాంతంలో లైసెన్స్ లేని వారిని పట్టుకొని జరిమానాలు వేసి, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసిన పోలీసులు. జాతీయ రహదారి మీద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు గాను ఆదివారం రామకృష్ణాపూర్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు, జాతీయరహదారి మీద ఇస్తానుసారంగా తమ వాహనాలను రాంగ్ రూట్ (వ్యతిరేక దిశలో ) నడుపుతూ, సవ్యమైన దిశలో వెళుతున్నటువంటి ఇతర వాహనదారులను ప్రమాదాల బారినపడేలా వాహనాలు నడుపుతున్న కొంతమంది ద్విచక్ర వారి వాహనాలను, అలాగే ఒక ఆటోను పట్టుకొని వారిని పోలీస్ స్టేషన్ తీసుకోని వచ్చి జరిమానాలతో పాటుగా వారి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేసినపోలీసులు. రోడ్డు ప్రమాదాల వలన చాలా మంది చనిపోతున్నారని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలకు ఎన్నిసార్లు అవగాహన కల్పించిన మళ్ళీ మళ్ళీ రాంగ్ రూట్ లో వాహనాలు నడుపుతున్నారని, ఇకమీదట ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడి, రోడ్డు నియమాలు పాటించకుండా రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే అలాంటి వారందరికీ మీద కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు.


# మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**అక్షర కలం/భద్రాచలం**

భద్రాచలం, అశోక్ నగర్ కొత్త కాలనీ నందు ఏర్పాటు చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం , వికాసా తరంగణి భద్రాచలం శాఖ సంయుక్త నిర్వహణలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేదలకు



ఉచితంగా వైద్యం అందించాలని ఉద్దేశంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ కమల రాజశేఖర్ ని, డాక్టర్ శ్రీకాంతి ని అభినందించారు.అనంతరం కాలనీ వాసులు ఈ యొక్క మెగా వైద్యశిబిరాన్నివినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, లైన్స్ క్లబ్ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆనంద జావళి... వెలుగుల దీపావళి

## నేడు దీపావళి (నరక చతుర్దశ) చెడుపై మంచి గెలుపునకు చిహ్నంగా సంబరాలు

**అక్షరకలం నల్గొండ**

**దీపావళి అంటే వెలుగుల పండగ, దీపకాంతులతో ఇంటిని అలంకరించి అందరూ ఆనందంగా జరుపుకునే ప్రభదినం. దీపావళి అంటేనే జీవితాల్లో వెలుగు తెస్తుందని ప్రజల నమ్మకం. చెడుపై మంచి**




**గెలుపునకు ప్రతీకగా.. అధర్మం పై దర్మం సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే సిరి కాంతుల పండగ. చీకటిని చీల్చుకుంటూ వెలుతురిని వెతుక్కుంటూ సాగడమే మానవ జీవితపు పరమార్థం. అలాంటి విజయపు వెలుగుల్ని ప్రజబందరికీ పంచే వేడుక. నల్గొండ జిల్లాలో సోమవారం సరక చతుర్దశి (దీపావళి)ని వైభవంగా జరుపుకోనున్నారు.**

### ఇల్లంతా అలంకరణ...

దీపకాంతులతో ఇంటిని అలంకరించి చిన్నా.. పెద్ద అనే తేడా లేకుండా పండగను ఆనందాలతో జరుపుకుంటారు. స్వాతి నక్షత్రంతో కలిసిన అమావాస్య నాడు దీపావళి జరుపుకోవాలని శాస్త్రం చెబుతుంది. ఈ రోజున దీప లక్ష్మి తన సహస్ర కరన కాంతులతో జ్ఞాన జ్యోతుల్ని ప్రకాశింపజేస్తుంది. దీపావళి రోజు తప్పనిసరిగా మహాలక్ష్మి పూజ చేస్తారు. వేయి పడగల పై భూభారాన్ని మోసే ఆదిశేషుడు తన పడగల్నిమార్పుకునే ఘట్టంలో భూమిపై ఏర్పడే మార్పులకు సంకేతంగా నరక చతుర్దశిని వర్ణించారు. అజ్ఞాన జనితమైన



వేదనే నరకం.ఆ వేదనని నివారించే జ్ఞాన దీర్ఘకాంతి దైవత్వం నరక చతుర్దశి విశిష్టత ఖగోళ విజ్ఞానంతో ముడివడి ఉంది. నరక చతుర్దశికి రూప చతుర్దశి అని మరోపేరు ఉంది. అంటే రూపాన్ని ప్రకాశింపజేసే పర్వం అని అర్ధం. ఈ రోజు సూర్యోదయానికి పూర్వమే పవిత్ర అభ్యంగ స్నానాన్ని ఆచరిస్తే శరీరానికి దివ్య శక్తి కలుగుతుందంటారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రజలు దీపావళిని వేడుకలను అట్టహాసంగా నిర్వహించుకోనున్నారు.



### దీపకాంతితో.. చెడు శక్తుల నిర్మూలన...

హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం ఇంటిలో దీపకాంతిఉంటే ఎలాంటి చెడు శక్తులు ప్రవేశించవని నమ్మకం. ఆ వెలుగులు నమ్మకాలు స్వచ్ఛంగా ఉండాలంటే నూనెతో వెలిగించే ప్రమిదలే మంచివి. దీపావళి వచ్చిందంటే ఇళ్లు వ్యాపార సంస్థలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిస్తారు. అలా కాకుండా మట్టి ప్రమిదల్లో నూనె దీపాలు వెలిగించి అలంకరణ చేయడమే ఉత్తమం. ప్రస్తుతం మార్కెట్లో ఎక్కడ చూసినా అల్యూమినియం, గట్టి ప్లాస్టిక్ తో చేసిన ప్రమిదలే కనిపిస్తున్నాయి. వాటి వల్ల పర్యావరణానికి హాని కలిగే అవకాశం ఉంది. కనుక ఇంటిలో దీపాలు పెట్టేందుకు మట్టి ప్రమీదలనే ఉపయోగించాలని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు. గోదుమ పిండి ప్రమిదలు, కొబ్బరి చిప్పలు, పండ్ల తొక్కల్లోనూ దీపాలు వెలిగించొచ్చని చెబుతున్నారు.

### సంప్రదాయాలను మరవ కూడదు..

ఇంటి ముందు దీపకాంతులు దారిద్ర్య నాశనానికి ప్రవేశ దీపకాంతుల నడుమ శ్రీ మహాలక్ష్మిని అష్టోత్తర శత నామాలతో ఆరాదిస్తే అమ్మవారి అనుగ్రహం అపారంగా ఉంటుంది. దీపావళి రోజు ప్రమిదల్లో జ్యోతులు వెలిగించి పూజ చేస్తే పుణ్యం లభిస్తుంది. మన సంస్కృతి సంప్రదాయాలను మరవ కుండా వేడుకలను సమైక్యంగా నిర్వహించుకోవాలని శాస్త్రం చెబుతుంది.

# ప్రజా సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా కుసిని కార్తీక్. ఎన్నిక

**అక్షర కలం/ భద్రాచలం**

స్థానిక ఏఎంసి కాలనీ నందు ప్రజా సంక్షేమ సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ ముఖ్యఅతిథిగా ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ ... యువత ప్రజా సంక్షేమ కోసం, ప్రజల హక్కుల సాధన కోసం పోరాటంలో భాగస్వామ్యం కావాలని, యువత తెలుసుకుంటే ఏదైనా



సాధించగలరని యువతను ప్రజా సంక్షేమ సంఘం ఉద్యమ నాయకులుగా ప్రోత్సహిస్తుందని అందులో భాగంగానే కుసిని కార్తిక్ నియామకం మండల నాయకుల, కార్యకర్తల ఉమ్మడి నిర్ణయంతో మండల అధ్యక్షులు గా నియమించడం జరిగిందని తెలిపారు. అనంతరం కుసిన కార్తిక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ సంఘానికి నన్ను నమ్మి మండల అధ్యక్షులు గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కి,జిల్లా అధ్యక్షులకి, అభినందనలు తెలియజేశారు. ప్రజా సంక్షేమ సంఘాన్ని ముందుకు తీసుకెళ్తంలో నా వంతు కృషి చేస్తానని, సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని న్యాయం కోసమే పోరాడుతానని మనస్సాక్షి గా ప్రతిజ్ఞ చేస్తున్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి రాజ్, యేసు, దశం బాబు, రామకృష్ణ, మురికి శ్రీను, భాస్కర్, యేసు, సామెల్ రాజు, తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

**వలిగొండ అక్టోబర్ 19 అక్షరకలం:**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటి ఛైర్మెన్ భుక్య భీమ నాయక్ అన్నారు.ఆదివారం ఆయన మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో మహిళ సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్,ఏపిఏం అంజయ్య,సిసిలు రవీందర్,అశోక్,బాబు,కందుల నర్సింహ,కునపురి శంకర్,వివో ఏలు జంగయ్య,గీత,మహిళ కమిటి సభ్యులు వరమ్మ,యాదమ్మ, పావని, అరుణ ,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్,19.**

మక్తల్.: మక్తల్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989 – 1990 పదో తరగతిపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ...బీవీఎన్ స్కూల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ కలిసి, తమ గురువు బస్వరాజ్ ను శాలువాతో సత్కరించారు. అంతకుముందు చిన్నారులు కావేరి దీక్షిత్ నృత్య ప్రదర్శన, అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత యోగ క్షేమాలు తెలుసుకుని, పూర్వ స్మృతులు నేమరువేసుకున్నారు. సమాజ సేవ కోసం తోచిన స్థాయిలో సహకరించాలని తీర్మానించారు. కార్యక్రమంలో మిత్రులు అరవింద్, చారి, నర్సింలు, మోహన్ బాబు , అంజి, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి..

### – దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి..

### ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 19.**



చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. చిన్నపిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని సూచించారు.

# ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి తన్నీరుతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి నూతన వధూవరులు వినోద్ రావు–అపర్ణలను ఆశీర్వదించారు.సిద్ధిపేట బైపాస్ రోడ్డులో రూరల్ పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న పద్మనాయక కళ్యాణ మండపంలో ఆదివారం వినోద్ రావు–అపర్ణల వివాహ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావుతో కలిసి ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులు వినోద్ రావు–అపర్ణలకు ఆశీస్సులు అందజేశారు.

# రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు

### శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**అక్షరకలం నల్గొండ**



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిరు దివ్వెలతో చీకట్లను పారదోలేది ఈ దీపావళి పండుగని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగును నింపాలని మనఃస్పూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన వివరించారు. సుఖ సంతోషాలు, సిరి సంపదలు, సౌభాగ్యం, సమృద్ధి ఎల్లప్పుడూ అందరి ఇండ్లలో వెల్లివిరియాలని కోరుకుంటూ తగు జాగ్రత్తలతో కుటుంబ సభ్యులందరు కలిసి దీపావళిని ఆనందంగా జరుపుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఎన్నో ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలను నిరాశ పరుస్తున్నది....

## శారద అంగన్వాడి యూనియన్ రాష్ట్ర నేత...

**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 19.**




మక్తల్ : ఆదివారం రోజు మక్తల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా రెండవ మహాసభలు ఘనంగా ప్రారంభమైనాయి మక్తల్ పట్టణ కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ఎస్ఆర్ఎం ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు.ఈ సభలో



ముఖ్య వత్తగా హాజరైన రాష్ట్ర నాయకురాలు శారద ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు అనేక ఆన్లైన్ పనులు అప్పజెప్తా ఉన్నాయని అయితే ఆన్లైన్లో పనులు చేసేందుకు మొబైల్ ఫోన్లు సహకరించడం లేదని, పాత ఫోన్లు పని చేయడం లేదని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానం వలన అంగన్వాడి కేంద్రాల ఉనికికే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఫ్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడీలకే అప్పచెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా మెస్స్ చార్జీలను పెంచాలని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.పోషణ అభియాన్, పోషన్ ట్రాక్ ,ఫేస్ క్యాప్చర్ బయోమెట్రిక్ విధానం వలన అంగన్వాడీలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని




ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మ మహాసభలలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామ్ రెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రామ్, జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు ప్రసంగించారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజు ఈ మధ్యకాలంలో మరణించిన అంగన్వాడీ టీచర్లకు వెలుపలకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా మహాసభ నిమిషం పాటు లేచి మౌనం పాటించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జోషి ప్రసంగించారు ఈ సభలకు అధ్యక్షత యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీమతి శశికళ అధ్యక్షత వహించగా, ఈ మహాసభకు శ్రీమతి మంజుల, శ్రీమతి భారతి ,అధ్యక్షత వర్గంగా వ్యవహరించారు.ఈ మహాసభలలో యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల నాయకులు నాగజ్యోతి, కవిత, భారతి ,విజయలక్ష్మి, చంద్రకళ, రాధిక రామ్లింగమ్మ తదితరులతోపాటు మక్తల్ మద్దూర్ నానిపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

# సిపిఎం భారీగా చేరికలు...

## సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసేది సిపిఎం పార్టీ మాత్రమే...

### నున్నా నాగేశ్వరరావు..

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం పరిధిలో ఎన్నికలతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించేది కేవలం సిపిఎం పార్టీ మాత్రమే అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. సరితా క్లీనిక్ సెంటర్ లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు.









ఈ సందర్భంగా పార్టీ 52 వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సభ నిర్వహించారు. ఆ ప్రాంతం నాయకులు పి సుభాష్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు సిపిఎం పార్టీలోకి చేరారు. నాయకులు నున్నా నాగేశ్వరరావు, వై విక్రమ్, యర్రా శ్రీనువాసురావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు ఖమ్మం నగరం అభివృద్ధి వైపు పరుగులు తీయడానికి ఒక ప్రధానమైన కారణం ఆనాడు 35 సంవత్సరాలు పాటు మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య పరిపాలన ప్రధాన కారణం అని గుర్తు చేశారు. ప్రణాళికాబద్ధంగా ఆనాడు ముందు చూపుతో సిపిఎం పార్టీ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య తీసుకున్న అభివృద్ధి కార్యక్రమాలే నేడు ఖమ్మం టౌన్ అభివృద్ధికి దోహదం చేశాయని తలిపారు. ఈరోజు కి మంచినీరు దానవాయిగూడెం స్టోరేజ్ నిర్వహణా చిర్రవూరి ఆలోచన అని పేర్కొన్నారు. నగరం అభివృద్ధి చెందుతుంది అని ముందు జాగ్రత్తలతో ఆనాడు చాలా ప్రాంతాల్లో 80 అడుగులు రహదారులు ఏర్పాటు చేశారని నేటికీ అవి ప్రధానమైన రహదారులు గా ఎంతో ఉపయోగకరంగా వున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఆందోళనలు నిర్వహించి నేడు అనేక సమస్యలు నగరంలో పరిష్కారం పార్టీ ఆధ్వర్యంలో జరిగాయి అని స్పష్టం చేశారు. ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ లు, ఆరు గ్యారంటీల అమలు, రహదారులు విస్తరణ, డ్రైనేజీ, నూతన బ్రిడ్జిలు ఏర్పాటు , వీధి లైట్లు, కోతులు, కుక్కలు తదితర ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల తరుపున పోరాటం పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్నాము అని తెలిపారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజల మధ్య వుండే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఖమ్మం నగరం మరింతగా అభివృద్ధి వైపు ముందుకు వెళుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పి సుభాష్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, కార్పొరేటర్లు ఎల్లంపల్లి వెంకట్రావు, యర్రా గోపి, వన్ టౌన్ కార్యదర్శి %ఖా% నాగులు మీరా, %ఖా% చిన్న హుస్సేన్, డి వీరబాబు, రవీంద్ర, చిరంజీవి, మల్లికార్జున్ రెడ్డి,రాజ్ కుమార్, రాజ్ బీర్, విశాల్, సుమిత్, పోతురాజు భిక్షంసంధ్యా, నాగుల్ మిరా, సురేష్జినరేందర్నల్లగిరి ఉపేందర్ ఎస్ కే సాదిక్మౌలాలిజిమ హేష్జిసైదా జినాగరాజ్జితదితరులు పాల్గొన్నారు



అక్షరకలం | APTELRNI No. 2009/27246

# సీఎం రేవంత్ రెడ్డి, పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం...

– డిగ్రీ కళాశాలకు నిధులు మంజూరు పై ధన్వాడ లో పాలాభిషేకం.






**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్: 19.**

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రానికి పేట నియోజక వర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి పట్టుదల కృషితో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం 6 కోట్ల




పదిలక్షల రూపాయలు మంజూరు చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పేట నియోజక వర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి చిత్రపటాలకు ఆదివారం



చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తాలో పాలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి,చిట్టెం మాధవరెడ్డి, ఉంగరాల వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, దామోదర్ రెడ్డి, ధన్వాడ మండల అధ్యక్షులు కావలి నరహరి, రాజేందర్రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,మండల నాయకులు ఉగ్గురాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు బేఖాతారు

## వాహనాలపై హ్యూమన్ రైట్స్ స్టిక్కర్లతో హల్ చల్

## చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు


**అక్షర కలం/**

వాహనాలపై హ్యూమన్ రైట్స్ కమిషన్, అడ్వకేట్, ప్రెస్, ఆన్ గవర్నమెంట్ డ్యూటీ, అంటూ స్టిక్కర్లు ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని ఇట్టి వాహనదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సంబంధిత అధికారులను కోరింది. ఇటీవల కాలంలో చాలామంది వాహన యజమానులు తమ వాహనాలపై ఆయా పేర్లతో కూడిన స్టిక్కర్లతో చలామణి అవుతుండటాన్ని గుర్తించిన హెచ్ఆర్సీ దీనిని సుమోటోగా స్వీకరించింది. చట్ట విరుద్ధంగా ఇటువంటి స్టిక్కర్లతో తిరుగుతున్న వాహనాల ఫోటోలను సైతం మీడియాకు విడుదల చేసింది. ఇలా వ్యవహరించడం స్టేట్ ఎంబ్లం ఆఫ్ ఇండియా యాక్ట్, మోటారు వాహన చట్ట ప్రకారం చట్ట విరుద్ధమని తేల్చి చెప్పింది. ఇట్టి విషయమై నాగార్జునసాగర్ పరిధిలో కూడా కొందరు వాహనాలపై హ్యూమన్ రైట్స్, ఆన్ గవర్నమెంట్ డ్యూటీ, అంటూ స్టిక్కర్లతో, పోలీస్ సైరన్లతో అనధికారకంగా తిరగటం గమనించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ కౌన్సిల్, నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ సభ్యులు, సమాచార హక్కు మానవ హక్కుల సమితి రాష్ట్ర కోశాధికారి గొట్టిముక్కల శివశంకరాచారి 8 సెప్టెంబర్ 2025 నాడు స్థానిక నాగార్జునసాగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో, సమాచార హక్కు మానవ హక్కుల సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కన్నెకంటి క్రాంతికుమార్ నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో ఇటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందించారు. కానీ సంబంధిత అధికారులు దీనిపై సరైన రీతిలో స్పందించకపోవడంతో ఇప్పటికీ కొంతమంది స్టిక్కర్లతో చలామణి అవుతూ సెటిల్మెంట్ దందాలు నిర్వహిస్తున్నారని, ఇట్టి విషయమై వార్తలు రాసిన విలేకరులను సైతం కేసులు పెడతాం అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పోలీసు శాఖ వారు ఇట్టి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రెండు ఎకరాల ప్లే గ్రౌండ్ మొదలుగునవి ప్రారంభించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి, మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**అక్షర కలం/ ప్రతినిధి :**

తమ పాఠశాలను సొంత నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన భవనాలను ప్రారంభించడానికి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి దంపతులకు కోలాటాలతో నృత్యాలతో ఘన స్వాగతం పలికిన కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినులు, సిబ్బంది గుమ్మడికాయ కొట్టి తరగతి గదులను ప్రారంభించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు.. విద్యార్థినులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో పాటు కలిసి సహపంక్తి భోజనం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి గారి కామెంట్స్ కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ మునుగోడు ప్రజలందరిదీ విద్య వైద్యం విషయంలోనే కాదు ఏ సమస్య ఉన్నా కూడా పరిష్కరించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సిద్ధంగా ఉంది మర్రిగూడ కస్తూరిబా పాఠశాల ఒక్కటే కాదు మునుగోడు నియోజకవర్గం లో ఉన్న 18 రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉన్న సమస్యలను కూడా











పరిష్కరిస్తాం ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు బాగా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు పేరు తెస్తూ ఈ ప్రాంతానికి కూడా పేరు తీసుకురావాలి విద్యార్థులను ప్రోత్సహించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుంది రాజగోపాల్ రెడ్డి గారు నియోజకవర్గంలో తండ్రులు కోల్పోయిన ఎంతో మంది పిల్లలకు పోస్ట్ ఆఫీస్ లో లక్ష రూపాయల డిపాజిట్ చేస్తూ సహాయం చేశారు కొందరు నన్ను ఎంపీగా పోటీ చేయమని అన్నారు.. సేవ చేయాలంటే పదవులు అవసరం లేదు మంచి మనసుంటే చాలు

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కామెంట్స్.....

కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చదివే విద్యార్థులకు శుభాకాంక్షలు నియోజకవర్గంలో మొత్తం 18 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి ఈ పాఠశాలకు వచ్చినప్పుడు విద్యార్థులు వాళ్ళ బాధలు చెబితే నాకు భాధేసింది ఆరోజే అనుకున్న ఏదో ఒక చోట ప్రారంభించాలని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పదివేల మందికి పరీక్షలు నిర్వహించి 1500 మందికి ఆపరేషన్లు చేయించాం మునుగోడు ప్రజల తరపున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మికి ప్రత్యేక అభినందనలు ఆడపిల్లలంటే మహాలక్ష్మి లు త్యాగానికి మారుపేరు మహిళలు ఈ ప్రపంచంలో తల్లి ప్రేమను మించింది లేదు ఇప్పటి విద్యార్థులే రేపటి మన భవిష్యత్తు, వీరికి ఎంత చేసిన తక్కువే చదువుతోపాటు మానసిక దృఢత్వం, శారీరక వ్యాయామం చాలా ముఖ్యం చదువు విషయంలో పిల్లలపై ఎక్కువగా ఒత్తిడి తీసుకురాకూడదు చదువుతోపాటు క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహన ను పెంపొందించాల్సిన బాధ్యత టీచర్లతో పాటు పాటు తల్లిదండ్రులకు కూడా ఉంటుంది మద్యం, డ్రగ్స్ తో యూత్ పెడదోవ పడుతున్నారు అందుకే ఒకవైపు టీచర్లు మరోవైపు పేరెంట్స్ పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి పిల్లల్ని తల్లిదండ్రులు అనుక్షణం పరిశీలిస్తూ ఉండాలి ప్రతి విద్యార్థి పై టీచర్లకు సునిషిత పరిశీలన ఉండాలి ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిగతా పాఠశాలలో కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అన్ని రంగాలలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరం కష్టపడదాం ఇక్కడున్న మహాలక్ష్మి లందరికీ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలి కస్తూరిబా బాలిక పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా 14 మంది సిబ్బందికి చాలా తక్కువ వేతనాలు వస్తున్నాయని నా దృష్టికి తీసుకువచ్చారు ప్రభుత్వంతో మాట్లాడి వాళ్ళ వేతనాల పెంపు కోసం కృషి చేస్తాను. ప్రభుత్వం వాళ్ల వేతనాలు పెంచే వరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రతినెల వాళ్ళ అకౌంట్లోకి 5000 రూపాయల చొప్పున 14 మందికి 70 వేల రూపాయలు ఇస్తాను.

# పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి గజమాలతో ఘన సన్మానం .



– కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు ఉంగరాల వెంకట్ రెడ్డి.

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 19.**

నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి ధన్వాడ మండల పరిధిలోని రామకృష్టయ్య పల్లి గ్రామంలో జరిగిన రైతులకు ఉచిత నీటి పంపుసెట్ మోటార్ల పంపిణీ కార్యక్రమంలో పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉంగరాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో



శాలువాలతో, గజమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి మండలాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ జరిగిన కార్యక్రమంలో శాలువాలతో పేట ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానించారు. అనంతరం డిగ్రీ కళాశాల నూతన భవనం మంజూరు కోసం నిధులు మంజూరు చేసినందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో పేట ఎమ్మెల్యే కు గణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు , యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఐదు కింటాల పత్తి దగ్నం

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్:19.**

నర్వ : నర్వ మండలంలోని లక్కీర్ దొడ్డి నరసింహ వరండాలో నిలువ ఉంచిన పత్తి షార్ట్ సర్క్యూట్ తో దాదాపు ఐదు కింటలపత్తి దగ్నమైందని లక్కీ దొడ్డి నరసింహ తెలియజేశారు ఐదు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పండించగా వెరీ పత్తిని తెచ్చి తన ఇంటి వరండాలో వేయగా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఎవరు లేని సమయాన పత్తి దగ్నమైనట్టు లక్కీ దొడ్డి నరసింహులు తెలియజేశారు. కష్టపడి పండించిన పంట దగ్నం కావడంతో కన్నీరు మున్నీరుతో వేలబో తున్నాడు వడ్డీ రైతులతో అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టి లాస్ట్ కు నోటికాడి బుక్క చేతి కందకుండా పోవడంతో నరసింహులు మనో ఆవేదనకు గురయ్యారు అప్పులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నాను ప్రభుత్వంఆదుకోవాలని ఆవేదన వ్యక్తపరుస్తున్నాడు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955